# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 217 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | గురువారం 30 అక్టోబర్ 2025


# మొంథా బీభత్సం




- 'మొంథా' తుఫాన్ ఆగింది.. రైతు కన్నీరు మిగిలింది
- ఏపీ తీరాన్ని దాటిన తీవ్ర తుపాను మొంథా, పలు జిల్లాల్లో విధ్వంసం
- గాలుల బీభత్సానికి ఇద్దరు మృతి, భారీగా ఆస్తి, పంట నష్టం
- కోనసీమలో 20 వేల ఎకరాల్లో వరి పంట ధ్వంసం
- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే, సమీక్ష
- పునరావాస కేంద్రాల్లోని బాధితులకు ఆర్థిక సాయం, నిత్యావసరాల పంపిణీ
- సహాయక చర్యల్లో పాల్గొంటున్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు

**అమరావతి**

మొంథా తీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్‌ను అతలాకుతలం చేసింది. బుధవారం తెల్లవారుజామున రాష్ట్ర తీరాన్ని దాటిన ఈ తుఫాను పెను విధ్వంసం సృష్టించింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, వేలాది ఇళ్లు, పంటలు, విద్యుత్ టవర్లు దెబ్బతిన్నాయి. తుపాను ధాటికి జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. భారీ గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కుండపోత వర్షాలకు వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో కోస్తా జిల్లాల్లోని అనేక గ్రామాలు, పట్టణాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలుచోట్ల రోడ్లపైకి వరద నీరు చేరడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి, - మిగతా3లో





## రాహుల్‌గాంధీ, తేజస్వి యాదవ్ నీతి రాజకీయాలు చేయలేరా?

- అధికార పార్టీ గెలిచినా అన్ని ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యం కాదు
- ప్రతిపక్ష కూటమి నేతలు ఇంత పచ్చిగా అబద్దాలు ఎందుకు చెబుతున్నారు
- తాము అధికారంలోకి వస్తే ఇంటింటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని మహాకూటమి నేతలు తమ మేనిఫెస్టోలో పేర్కొనడంపై రాజ్‌నాథ్ ఆగ్రహం

## ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

- మొంథా బీభత్సంపై సీఎం చంద్రబాబు సమీక్ష...
- మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు
- తుపాను బాధితులకు తక్షణ సాయం.. సమీక్షలో సీఎం కీలక ఆదేశాలు
- భారీ పంట నష్టం.. యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్న చంద్రబాబు
- విద్యుత్, రహదారుల పునరుద్ధరణకు తక్షణ చర్యలు
- తుపాను మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం
- పారిశుధ్యం, తాగునీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్న సీఎం



**అమరావతి**

మొంథా తుపాను సృష్టించిన బీభత్సం నుంచి ప్రజలను, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. పంట నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలతో ఐదు రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది వేగంగా నష్టాన్ని అంచనా వేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అదే సమయంలో, తుపాను కారణంగా మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం అందించనున్నట్లు ప్రకటించారు. బుధవారం ఉదయం తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, ప్రజల ఇబ్బందులను స్వయంగా తెలుసుకున్న ముఖ్యమంత్రి, సాయంత్రం - మిగతా3లో



## ప్రధానిగా మోదీ.. బీహార్ సీఎంగా నితీశ్.. ఏ సీటూ ఖాళీగా లేదు

- కేంద్రంలో ప్రధానిగా నరేంద్రమోదీ ఉంటారు
- బీహార్ ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ కొనసాగుతారు
- లాలూయాదవ్, రాహుల్‌గాంధీ అక్రమార్కులకు రక్షకులు
- ఓటర్ల జాబితాలో అక్రమంగా చేరినవాళ్లను తొలగించవద్దని వారు డిమాండ్ చేస్తున్నారు.
- దేశంలో అక్రమంగా చొరబడి ఓటర్ల జాబితాల్లో పేర్లు నమోదు చేసుకున్నవారిని తొలగించాలా.. వద్దా..?

# మరో 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలి



- మొంథా తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో మంత్రి లోకేశ్ సమీక్ష
- తుపాను సహాయక చర్యలపై దృష్టిసారించిన మంత్రి
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం
- విద్యుత్ పునరుద్ధరణ, పంట నష్టం అంచనాపై ప్రత్యేక దృష్టి
- ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సూచన
- దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు వెంటనే చేపట్టాలన్న ఆదేశాలు

**అమరావతి**

మొంథా తుపాను తీరం దాటిన నేపథ్యంలో, ప్రభావిత జిల్లాల్లో సహాయక చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. తుపాను అనంతర పరిస్థితులపై విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో హోంమంత్రి అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఆర్టీజీఎస్ సెక్రటరీ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు. తుపాను నష్టం, సహాయక చర్యలపై లోకేశ్ అధికారులకు పలు కీలక - మిగతా3లో



## మొంథా తుఫాన్ తీవ్రత తగ్గినా విద్యుత్, రవాణా ఇబ్బందులు

### రాష్ట్ర వ్యవసాయ, సహకార, ఉద్యాన, మార్కెటింగ్, డైరి, రీడెవలప్మెంట్ మరియు మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**అమలాపురం**

మొంథా తుఫాన్ ముందుగా ఊహించినంత తీవ్రత కనబరచకపోయినా, విద్యుత్ సరఫరా మరియు రహదారి రవాణా వ్యవస్థలకు ఇబ్బందులు కలిగించిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, ఉద్యాన, మార్కెటింగ్, డైరి, రీడెవలప్మెంట్ మరియు మత్స్యశాఖ మంత్రి కింజరాపు - మిగతా3లో



## ఓట్ల కోసం ప్రధాని భరతనాట్యం చేయమన్నా చేస్తారు

- ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల్లో లబ్ధిపొందడానికి ఏదో ఒక డ్రామా ఆడుతారు
- చట్ పూజ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ యమునా నదిలో స్నానం చేస్తానని చెప్పారు
- అయితే నదిలో కాకుండా నది పక్కన ఒక కుంటను తవ్వించి, అందులో పైప్ ద్వారా స్వచ్ఛమైన నీళ్లను నింపించి స్నానం చేశారు

## ప్రధానిగా మోదీ.. బీహార్ సీఎంగా నితీశ్..

# ఏ సీటూ ఖాళీగా లేదు

అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో బీహార్ రాష్ట్రంలో రాజకీయాలు వేడెక్కాయి. ప్రధాన పార్టీలు గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో పార్టీల నేతలు ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఇక ప్రతిపక్ష కూటమి మహాగఠ్‌బంధన్ సీఎం అభ్యర్థిగా తేజస్వీయాదవ్ పేరును ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఎన్డీయే కూటమి మాత్రం ఇప్పటి వరకూ సీఎం అభ్యర్థిని ప్రకటించలేదు. దీంతో ఎన్డీయే కూటమి సీఎం అభ్యర్థి ఎవరన్నదానిపై తీవ్రంగా చర్చ జరుగుతోంది. దీనిపై ప్రతిపక్ష కూటమి పార్టీల నేతలు బీజేపీ, జేడీయూ లక్ష్యంగా విమర్శలకు ఎక్కుపెట్టాయి. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీల విమర్శలకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కౌంటర్ ఇచ్చారు. బీహార్‌లో దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్ షా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఏ సీటూ ఖాళీగా లేదని వ్యాఖ్యానించారు. కేంద్రంలో ప్రధానిగా నరేంద్రమోదీ ఉంటారన్నారు. బీహార్ ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ కొనసాగుతారని స్పష్టం చేశారు. బీహార్ ఎన్నికలు రెండు విడతల్లో జరగనున్న విషయం తెలిసిందే. నవంబర్ 6న తొలి విడత, నవంబర్ 11న రెండో విడత ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది.



**లాలూయాదవ్, రాహుల్‌గాంధీ అక్రమార్కులకు రక్షకులు**

ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ అక్రమార్కులకు రక్షకులుగా ఉంటున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శించారు. ఓటర్ల జాబితాలో అక్రమంగా చేరినవాళ్లను తొలగించవద్దని వారు డిమాండ్ చేస్తున్నారని మండిపడ్డారు. బెగుసరాయ్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమిత్ షా ప్రసంగించారు. దేశంలో అక్రమంగా చొరబడి ఓటర్ల జాబితాల్లో పేర్లు నమోదు చేసుకున్నవారిని తొలగించాలా.. వద్దా..? అని ఓటర్లను ఉద్దేశించి షా ప్రశ్నించారు. యావత్ బీహార్‌ను ఇస్లామిక్ రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో ఇక్కడ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా పురుడుపోసుకుందని షా ఆరోపించారు. కానీ ప్రధాని నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా 100 ప్రదేశాల్లో సోదాలు చేయించి పీఎఫ్ఐ సభ్యులను అరెస్ట్ చేయించారని, అందరినీ జైల్లో పెట్టించారని అమిత్ షా తెలిపారు. మీరంతా ఆ పీఎఫ్ఐ సభ్యులను వదిలిపెట్టాలని కోరుకుంటున్నారా..? అని ఓటర్లను ప్రశ్నించారు. పీఎఫ్ఐ అనేది జాతి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థ అని, అందుకే ప్రధాని మోదీ ఆ సంస్థపై నిషేధం విధించారని తెలిపారు. కానీ ఇప్పుడు లాలూ ప్రసాద్ యాదవ్ పీఎఫ్ఐ సభ్యులను పగటి కలల్లో విహరింప జేస్తున్నారని, తాము అధికారంలోకి రాగానే మిమ్మల్ని జైళ్ల నుంచి విడుదల చేస్తామని వారికి హామీ ఇచ్చారని అమిత్ షా ఆరోపించారు. కానీ ప్రధాని మోదీ మాత్రం భారత భూభాగంపైన ఉగ్రవాదాన్ని, నక్సలిజాన్ని తుడిచిపెట్టే పనిలో ఉన్నారని చెప్పారు. వచ్చే ఏడాది మార్చి 31 కల్లా దేశంలో నక్సలిజం అంతం కాబోతోందని అన్నారు.


# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ



**సుక్మా(బీజాపూర్):** మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. వరుస లొంగుబాటు చర్యల్లో భాగంగా తాజాగా భారీ సంఖ్యలో మావోయిస్టులు బుధవారం(అక్టోబర్ 29వ తేదీ) లొంగిపోయారు. బీజాపూర్ జిల్లాలో 51 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో 9 మంది మహిళలు కూడా ఉన్నారు. అయితే కాంకేర్ జిల్లాలో 21 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దాంతో ఈరోజు 72 మంది మావోయిస్టులు లొంగిపోయారు. గత కొన్నిరోజులుగా మావోయిస్టుల లొంగుబాటు పరంపర కొనసాగుతోంది. మావోయిస్టు కీలక నేతల దగ్గర్నుంచీ కింది స్థాయిలో పని చేసే వరకూ చూస్తూ ప్రతీ రోజూ లొంగిపోతూనే ఉన్నారు. నిన్న( మంగళవారం, అక్టోబర్ 28వ తేదీ) పుల్లూరు ప్రసాద్‌రావు అలియాస్ చంద్రన్న, బండి ప్రకాష్‌లు లొంగిపోయారు. తెలంగాణ ఎస్ఐబీ (ప్రత్యేక ఇంటెలిజెన్స్ బ్యూరో) చేపట్టిన కీలక ఆపరేషన్‌లో ఈ ఇద్దరు మావోయిస్టు కీలక నేతలు లొంగిపోయారు. ఆ పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్, తక్కళ్ళపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్నలు కొన్ని రోజుల క్రితం లొంగిపోయారు. మావోయిస్టు పార్టీలో కీలక నేతలుగా ఉన్న వీరు లొంగిపోయిన తర్వాత వందల సంఖ్యలో మావోయిస్టులు సైతం వారి వారిప్రాంతాల్లో పోలీసుల ఎదుట లొంగిపోతూ వస్తున్నారు. కేంద్ర బలగాలు చేపట్టిన ఆపరేషన్ కగార్ సక్సెస్ కావడంతో మావోయిస్టులు తమ ఆయుధాల్ని వీడి జనజీవన స్రవంతిలోకి వస్తున్నారు. కాగా, దండకారణ్యంలో పరిస్థితులు తమకు అనుకూలంగా మారాయనే నమ్మకం రాగానే 2024 జనవరిలో ఆపరేషన్ కగార్ మొదలైంది. దళాల కదలికలపై మానవ, సాంకేతిక నిఘాతో కచ్చితమైన దాడులు చేయడం మొదలైంది. అప్పటి నుంచి ప్రతీ ఎన్‌కౌంటర్ మావోయిస్టులకు భారీ నష్టం చేస్తూ వచ్చింది. చివరకు ఆ పార్టీలో ఓ వర్గం సాయుధ పోరాటానికి సెలవు ప్రకటించి లొంగుబాటుకు సిద్ధం కావాల్సి వచ్చింది. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలన్నీ మావోయిస్టులకు అనుకూలంగా లేకపోవడంతో వారు లొంగిపోక తప్పడం లేదనేది అంగీకరించాల్సిన విషయం.

## కోట్లు కుమ్మరించారు..

# ఢిల్లీలో వర్షం కురవలేదు



**ఢిల్లీ:** ఢిల్లీలో క్లౌడ్ సీడింగ్‌కు బ్రేక్ పడింది. కాలుష్య రాజధానిగా మారిన ఢిల్లీలో వాయు కాలుష్య భూతాన్ని తరిమికొట్టాలని రేఖా గుప్తా సారథ్యంలోని ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన క్లౌడ్ సీడింగ్ ఫెయిల్ అయ్యింది. మేఘాలను చల్లబరిచి వర్షింపజేసే రసాయనాలను చల్లే విమానాలను రంగంలోకి దింపింది. ఐఐటీ-కాన్పూర్ సహకారం, సమన్వయంతో నిన్న (అక్టోబర్ 28, మంగళవారం) రాజధానిలో మేఘావృత గగనతలంలో మేఘమథన క్రతువుకు శ్రీకారం చుట్టింది. మరికొన్ని రోజుల పాటు ఈ విమానాలు రసాయనాలను వెదజల్లే ప్రక్రియ కొనసాగుతుందని కూడా ప్రభుత్వం వెల్లడించింది. అయితే, మేఘాల్లో తగినంత తేమ లేకపోవడంతో వర్షం కురవలేదు. దీంతో ఈ ప్రక్రియను రాష్ట ప్రభుత్వం నిలిపివేసింది. ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు సాగిస్తోంది. వర్షించని మేఘాల నుంచి చినుకులు కురిసేలా చేసే ఈ ప్రక్రియను సాధారణంగా క్లౌడ్-సీడింగ్ అంటారు. ఇందుకోసం ప్రభుత్వం సుమారు రూ.3.21 కోట్లు కేటాయించింది. అయితే, ఇది వాయు కాలుష్యానికి తాత్కాలిక ఉపశమనంగా పనిచేస్తుందని, ఖరీదైన ఈ ప్రక్రియను శాశ్వత పరిష్కారంగా భావించకూడదని పలువురు పర్యావరణవేత్తలు అంటున్నారు. ఐఐటీ కాన్పూర్ డైరెక్టర్ మనీంద్ర అగర్వాల్ ఇవాళ(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. క్లౌడ్ సీడింగ్ ప్రయోగం ద్వారా కృత్రిమ వర్షం రాలేదు కానీ భవిష్యత్తు ప్రయత్నాలకు ముఖ్యమైన సమాచారం లభించిందని తెలిపారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన 15 మానిటరింగ్ స్టేషన్ల ద్వారా సేకరించిన డేటా ప్రకారం, %ఖావీ 2.5,ౢావీ% 10 మలినాల స్థాయిల్లో 6%-%10 శాతం తగ్గుదల కనిపించిందని ఆయన చెప్పారు. కాగా, ఢిల్లీ స్థానిక ప్రాంతాలను కృత్రిమ వర్షాలతో తడిసి ముద్దచేసేందుకు ప్రత్యేక విమానాలు మంగళవారం(అక్టోబర్ 28) కాన్పూర్ నుంచి బయల్దేరాయి. ఢిల్లీలోని బురారీ, నార్త్ కరోల్ బాగ్, మయూర్ విహార్ వంటి ప్రాంతాల మీది మేఘాలపై ఈ విమానాలు సిల్వర్ అయోడైడ్, సోడియం క్లోరైడ్ మిశ్రమాలను చల్లాయి. దాదాపు 20 శాతం తేమ ఉన్న మేఘాలను కృత్రిమ వర్షాల కోసం ఎంపిక చేశారు. సెస్నా రకం విమానం ఒక్కోటి 2%-%2.5 కేజీల బరువైన రసాయన మిశ్రమాన్ని వేర్వేరు చోట్ల వెదజల్లింది. దాదాపు 8 ప్రాంతాల్లో క్లౌడ్%-%సీడింగ్‌ను చేపట్టారు.



### ప్రైవేటు బస్సులో రూ.కోటి సీజ్

**బెంగళూరు:** గోవా నుంచి బెంగళూరుకు అక్రమంగా ప్రైవేట్ బస్సులో కోటి రూపాయలను తరలిస్తుండగా ఉత్తర కన్నడ జిల్లా కారవార%-%గోవా సరిహద్దులోని మజాళి చెక్‌పోస్ట్‌లో పోలీసులు పట్టుకున్నారు. చెక్‌పోస్టులో పోలీసులు తనిఖీలు చేయగా గోనె సంచిలో దాచిన నోట్ల కట్టలు లభించాయి. బెంగళూరుకు చెందిన కల్లేశ, రాజస్థాన్‌కు చెందిన బమరరామ్‌లు ఈ డబ్బు తరలిస్తున్నారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. కల్లేశ, బరమరామ్‌లు గోవాలో ఓ వ్యక్తి నుంచి నగదు తీసుకొని బెంగళూరుకు తీసుకెళుతున్నట్లు చెప్పారు. చిత్తాకుల పోలీసులు నగదు స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేశారు.

### రఫేల్ యుద్ధ విమానంలో రాష్ట్రపతి గగన విహారం



**ఢిల్లీ:** దేశ ప్రథమ పౌరురాలు, భారత రాష్ట్రపతి, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపదీ ముర్ము రఫేల్ యుద్ధ విమానంలో ప్రయాణించారు. హర్యానాలోని అంబాలా వైమానిక స్థావరం నుంచి ద్రౌపది ముర్ము రఫేల్‌లో గగన విహారం చేశారు. వాయుసేన చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ ప్రత్యక్షంగా వీక్షించారు. ఇక, గతంలో నాటి రాష్ట్రపతులు ఏపీజే అబ్దుల్ కలాం, ప్రతిభా పాటిల్ సైతం తమ హయాంలో వేర్వేరు యుద్ధ విమానాల్లో ప్రయాణించారు. అయితే, ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో అమాయక పర్యాటకులను పాక్ ముష్కరులు అత్యంత పైశాచికంగా దాడి చేసి ప్రాణాలు బలిగొనడం తెలిసిందే. దీనికి ప్రతిగా పాక్‌పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో రాఫెల్ యుద్ధవిమానాలను సైన్యం అత్యంత సమర్థవంతంగా వినియోగించింది. ఇంతటి కీలకమైన బాధ్యతలు నిర్వర్తించిన యుద్ధ విమానంలో రాష్ట్రపతి ముర్ము ప్రయాణించారు. రాఫెల్ యుద్ధ విమానంలో ముర్ము సహ పైలట్‌గా పాల్గొన్నారు. గతంలో నాటి రాష్ట్రపతులు ఏపీజే అబ్దుల్ కలాం, ప్రతిభా పాటిల్ సైతం తమ హయాంలో వేర్వేరు యుద్ధవిమానాల్లో ప్రయాణించారు. 2006 జూన్ 8వ తేదీ సుఖోయ్%-%30ఎంకేఐ యుద్ధ విమానంలో కలాం ప్రయాణించారు. 2009 నవంబర్ 25న పుణె సమీపంలోని లోహెగావ్ వైమానిక స్థావరం నుంచి అదే సుఖోయ్%-%30ఎంకేఐ విమానంలో ప్రతిభా పాటిల్ ప్రయాణించారు. ముర్ము సైతం అస్సాంలోని తేజ్‌పూర్ వైమానిక స్థావరం నుంచి అదే విమానంలో ప్రయాణించి యుద్ధ విమానంలో ప్రయాణించిన మూడో రాష్ట్రపతిగా, రెండో మహిళా ఉపరాష్ట్రపతిగా రికార్డ్ నెలకొల్పారు. ఫ్రాన్స్‌లోని దిగ్గజ విమానయాన రంగ సంస్థ దస్సాల్ట్ ఏవియేషన్ వారి రాఫెల్ యుద్ధ విమానాలను భారత్ కొనుగోలుచేసి 2020 సెప్టెంబర్‌లో అంబాలా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో భారత వాయుసేనకు అందించింది. ఫ్రాన్స్ నుంచి తొలి విడతగా ఐదు రాఫెల్‌లు 2020 జూలై 27న భారత్‌కు ఎగిరొచ్చాయి. వాటిని 17వ స్క్వాడ్రాన్ అయిన 'గోల్డెన్ ఆరోస్'లో భాగస్వాములుగా చేర్చారు

### ఓట్ల కోసం ప్రధాని భరతనాట్యం చేయమన్నా చేస్తారు



బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష కూటముల నేతల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు రసవత్తరంగా మారాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒకరిపై ఒకరు పోటాపోటీగా దూషణలకు దిగుతున్నారు. తాజాగా దర్భంగాలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల్లో లబ్ధిపొందడానికి ఏదో ఒక డ్రామా ఆడుతారని రాహుల్‌గాంధీ విమర్శించారు. చట్ పూజ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ యమునా నదిలో స్నానం చేస్తానని చెప్పారని, అయితే నదిలో కాకుండా నది పక్కన ఒక కుంటను తవ్వించి, అందులో పైప్ ద్వారా స్వచ్ఛమైన నీళ్లను నింపించి స్నానం చేశారని తెలిపారు. ఈ చర్య ద్వారా యమునా నదిలో మురుగు నీరు ప్రవహిస్తుందనే నిజాన్ని దేశానికి తెలియజెప్పారని ఎద్దేవా చేశారు. ఎన్నికల కోసం ప్రధాని ఈ డ్రామా ఆడారని, అయితే కుంటలోకి స్వచ్ఛమైన నీళ్లను వదిలేందుకు ఏర్పాటు చేసిన పైపు ఫొటో బయటపడటంతో ఆ డ్రామా బెడిసికొట్టిందని రాహుల్ చెప్పారు. తర్వాత జరిగే ప్రధాని ప్రచార సభలో ఓ 200 మంది లేచి ఓట్ల కోసం డ్యాన్స్ చేయాలని ప్రధానిని కోరితే వెంటనే డ్యాన్స్ మొదలవుతుందని రాహుల్‌గాంధీ ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ ఏకంగా భరతనాట్యమే చేస్తారని ఆయన విమర్శించారు.

**అంబానీ, అదానీలకు ఆస్తులు కట్టబెట్టడమే అభివృద్ధా?**

'బడా వ్యాపారవేత్తలైన ముకేశ్ అంబానీ గౌతమ్ అదానీలకు ప్రభుత్వ ఆస్తులను కట్టబెట్టడమే అభివృద్ధా..?' అని కాంగ్రెస్ అగ్ర నేత లోకసభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా దర్భంగాలో మాట్లాడిన రాహుల్‌గాంధీ.. మోదీ సర్కారుపై విమర్శలు గుప్పించారు. భూమిలేని నిరుపేదలకు భూమి ఇవ్వడానికి భూమి కొరత ఉన్నదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెబుతున్నారని, మరి అదే నిజమైతే అదానీకి ఒక్క రూపాయికే కట్టబెడుతున్న భూమి ఎక్కడిదని రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. అది బీహార్ రైతుల భూమి కాదా..? అని ప్రశ్నించారు. అంబానీ, అదానీ కావాలనుకుంటే భూమి దొరుకుతుందని, రెండు నిమిషాల్లో రైతుల నుంచి లాక్కుని వారికి కట్టబెడుతారని ఆరోపించారు. కానీ పేద రైతు తన బిడ్డ ఉపాధి కోసం భూమి అడిగితే బీహార్‌లో భూమి ఎక్కడుందని అమిత్ షా దబాయిస్తున్నారని రాహుల్‌గాంధీ మండిపడ్డారు. ధారవిలో ఎంతో మంది బీహారీలు చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్నారని, అయితే లక్షల కోట్ల విలువ చేసే ఆ భూమిని లాక్కుని మోదీ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అదానీకి కట్టబెట్టిందని విమర్శించారు. మోదీ సర్కారు దృష్టిలో అభివృద్ధి అంటే ఇదేనని రాహుల్‌గాంధీ ఎద్దేవా చేశారు. అంబానీ, అదానీలకు ఆస్తులను కట్టబెట్టడమే అభివృద్ధి అని విమర్శించారు. బడా వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు తీసుకున్న కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేయడమే అభివృద్ధి అని మండిపడ్డారు.

### రాహుల్‌గాంధీ, తేజస్వి యాదవ్ నీతి రాజకీయాలు చేయలేరా..?



బీహార్ ప్రతిపక్ష కూటమి మహాగఠ్‌బంధన్‌లోని ప్రధాన పార్టీల నాయకులైన రాహుల్‌గాంధీ, తేజస్వియాదవ్ లాలూప్రసాద్ యాదవ్‌పై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. వారు నీతి లేని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే ఇంటింటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని మహాకూటమి నేతలు తమ మేనిఫెస్టోలో పేర్కొనడంపై రాజ్‌నాథ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం సాధ్యమేనా అని ప్రశ్నించారు. బీహార్‌లో సుమారుగా 2.70 కోట్ల ఇండ్లు ఉన్నాయని, అన్ని ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడం ఎలా సాధ్యమని అన్నారు. అధికార పార్టీ గెలిచినా అన్ని ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యం కాదని రాజ్‌నాథ్ చెప్పారు. ప్రతిపక్ష కూటమి నేతలు ఇంత పచ్చిగా అబద్ధాలు ఎందుకు చెబుతున్నారని ప్రశ్నించారు. ఇవాళ బీహార్‌లోని బార్హ్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో రక్షణ మంత్రి ప్రసంగించారు. రాహుల్‌గాంధీ, తేజస్వి యాదవ్, లాలూ యాదవ్‌లకు నీతిమంతమైన రాజకీయాలు చేయడం రాదా..? అని ఎద్దేవా చేశారు.

# ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి..

-మొదటిపేజీ తరువాయి

సచివాలయంలోని ఆర్టీజీ కేంద్రంలో ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయక, పునరుద్ధరణ చర్యలపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

**భారీగా పంట నష్టం.. ప్రాథమిక అంచనాలు వెల్లడి**

సమావేశంలో అధికారులు తుపాను వల్ల జరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 304 మండలాల్లోని 1,825 గ్రామాల్లో సుమారు 87 వేల హెక్టార్లలో పంటలకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశామని తెలిపారు. ఇందులో 59 వేల హెక్టార్లకు పైగా వరి పంట నీట మునిగిందని, ప్రత్తి, మొక్కజొన్న, మినుము వంటి ఇతర పంటలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా 78,796 మంది రైతులు నష్టపోయారని, 42 పశువులు కూడా మృత్యువాత పడ్డాయని వివరించారు. అయితే ఇది కేవలం ప్రాథమిక అంచనా మాత్రమేనని, క్షేత్రస్థాయిలో వాస్తవ నష్టం ఇంకా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, వ్యవసాయ శాస్త్రవేత్తలు వెంటనే దెబ్బతిన్న పొలాలను సందర్శించి, పంటలను కాపాడుకునే మార్గాలపై రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని నిర్దేశించారు.

**విద్యుత్, రవాణా పునరుద్ధరణే లక్ష్యం**

సహాయక చర్యల పురోగతిని అడిగి తెలుసుకున్న చంద్రబాబు, విద్యుత్ సరఫరా, రహదారుల పునరుద్ధరణ పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. బుధవారం రాత్రికి అన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని, గురువారం నాటికి దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు పూర్తి చేయాలని గడువు విధించారు. ఈ పనుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏపీఎస్ ఆర్టీసీ బస్సు సర్వీసులను యధావిధిగా కొనసాగించాలని సూచించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ.. కూలిపోయిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తున్నామని, ఫీడర్లను పునరుద్ధరిస్తున్నామని తెలిపారు.

**ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి.. కలెక్టర్‌పై అసహనం**

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య పనులు ముమ్మరం చేయాలని, ఎక్కడా నీరు నిలిచిపోకుండా డ్రైనేజీలను శుభ్రపరచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న ప్రతి కుటుంబానికి గురువారం నాటికల్లా బియ్యం, నిత్యావసర సరుకులు అందజేయాలని స్పష్టం చేశారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని, డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా రూరల్ వాటర్ సప్లయ్ అధికారులు చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఒంగోలు పట్టణంలోని పలు కాలనీలు నీట మునగడంపై ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు పనితీరుపై ముఖ్యమంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పాలనా వైఫల్యాలు పునరావృతం కావొద్దని, విపత్తుల నిర్వహణలో పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. ప్రతి జిల్లా ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు.

**భారీ ఎత్తున సహాయక చర్యలు**

మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలోని 249 మండలాలు, 1,434 గ్రామాలు, 48 మున్సిపాలిటీల్లోని దాదాపు 18 లక్షల మంది ప్రజలు ప్రభావితమయ్యారు. ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యగా 1,209 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, 1.16 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. తుపాను కారణంగా రాష్ట్రంలో 380 కిలోమీటర్ల పంచాయతీరాజ్ రహదారులు, 14 వంతెనలు, కల్వర్టులు దెబ్బతినడంతో రూ. 4.86 కోట్ల నష్టం వాటిల్లింది. అలాగే 2,294 కిలోమీటర్ల ఆర్ అండ్ బీ రోడ్లకు రూ. 1,424 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అంచనా. గ్రామీణ నీటి సరఫరా విభాగానికి రూ. 36 కోట్లు, జలవనరుల శాఖకు రూ. 16.45 కోట్ల నష్టం జరిగింది. సహాయక చర్యల్లో భాగంగా 3,175 మంది గర్భిణీలను ఆసుపత్రులకు తరలించగా, 2,130 వైద్య శిబిరాలు నిర్వహించారు. రహదారులపై విరిగిపడిన 380 చెట్లను తొలగించి రవాణాకు అంతరాయం లేకుండా చేశారు. తుపాను తీరం దాటడంతో వర్షాలు తగ్గుముఖం పట్టాయని, ప్రభుత్వ చర్యలపై ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తమవుతోందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ తీవ్రత తగ్గినా విద్యుత్, రవాణా ఇబ్బందులు

-మొదటిపేజీ తరువాయి

అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి తుఫాన్ సహాయక చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తుఫాన్ ఈదురుగాలుల ప్రభావంతో జిల్లావ్యాప్తంగా సుమారు 300 విద్యుత్ స్తంభాలు కూలిపోయాయని, వాటి పునరుద్ధరణ పనుల్లో 80 శాతం పూర్తి అయ్యిందని, మిగిలిన 20 శాతం పనులు రాబోయే రెండు గంటల్లో పూర్తి చేసి ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు. ఎంఈడీ పర్యవేక్షణలో యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు రేయింబవళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 54 సబ్‌స్టేషన్లు తుఫాన్ ప్రభావానికి లోనయ్యాయని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మొదటి ప్రాధాన్యతగా ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేయాలి అని సూచించారని, ఆ దిశగా వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రామచంద్రపురం, రాజమహేంద్రవరం, ముమ్మిడివరం వంటి ప్రాంతాల నుండి మానవ వనరులను తరలించి విద్యుత్ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. జిల్లావ్యాప్తంగా 134 కిలోమీటర్ల మేర రహదారులపై కూలిన వృక్షాలను తొలగించి రాకపోకలను పూర్తిగా పునరుద్ధరించామని, నేటి నుండి ఆర్టీసీ బస్సులు నూటికి నూరు శాతం రాకపోకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగళవారం పునరావాస కేంద్రాలలో భోజన వసతి పొందిన వారందరికీ బుధవారం సాయంత్రం వరకు ఆశ్రయం కల్పించి, రాత్రి భోజనం అనంతరం స్వగృహాలకు పంపించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.3,000 ఆర్థిక సహాయాన్ని వెంటనే అందజేయాలని అధికారులు ఆదేశించారని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 400 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి 10,150 మందికి ఆశ్రయం కల్పించామని, వీరిలో ప్రతి కుటుంబానికి రూ.3,000 చొప్పున, ఒంటరి వ్యక్తులకు రూ.1,000 చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. మత్స్యకారులు, చేనేత కార్మికులు తుఫాన్ ప్రభావంతో ఐదు రోజులుగా ఉపాధి కోల్పోయినందున వారికి 50 కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు చెప్పారు. బియ్యం పంపిణీని రేషన్ డీలర్ల ద్వారా నేటి నుండే ప్రారంభించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి నిశాంతిని ఆదేశించినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా సుమారు 20 వేల ఎకరాల వరి పంట తుఫాన్ ప్రభావంతో నష్టపోయిందని, అలాగే ఉద్యాన పంటలైన అరటి తదితర పంటలు కూడా నష్టానికి గురైనట్లు తెలిపారు. ఈ నష్టాలను అంచనా వేసేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి పూర్తి స్థాయి నివేదిక సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. పంటల నష్టాలను తగ్గించేందుకు విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల సహకారంతో చర్యలు తీసుకుంటామని, ఆర్థిక సహాయం పారదర్శకంగా అందజేయాలని సూచించారు. బియ్యం, ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములుగా చేసుకోవాలని ఆదేశించారు. మామిడికుదురు మండలంలో తుఫాన్ సమయంలో మరణించిన మహిళ కుటుంబానికి, పోస్ట్‌మార్టం అనంతరం ఐదు లక్షల రూపాయల పరిహారం స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ చేతుల మీదుగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తుఫాన్ సహాయక చర్యల ప్రత్యేక అధికారి వి. విజయరామరాజు, జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, ఎంపీ జి. హరీష్ మాథుర్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఎమ్మెల్యేలు అయితాపత్తులు ఆనందరావు, నిమ్మకాయల చిన్నరాజప్ప, అమలాపురం చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మెట్ల రమణబాబు (డిఆర్ఓ), కే. మాధవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ సిటీగా తిరుపతి

**తిరుపతి :** తిరుపతి ఇక గ్రేటర్ సిటీగా మారనుంది! 30 చ.కి.మీ నుంచి 284 చ.కి.మీకి విస్తరించనున్న నగరం, 4.5 లక్షల నుంచి 7.5 లక్షలకు పెరగనున్న జనాభా. గ్రామీణ, చంద్రగిరి, రేణిగుంట, ఏర్పేడు మండలాల్లోని 63 గ్రామ పంచాయతీలు విలీనం కానున్నాయి. సీఎం ఆదేశాలతో ఈ ప్రతిపాదనలు ప్రభుత్వ ఆమోదం కోసం సిద్ధమయ్యాయి. తిరుపతి రూపురేఖలు మారనున్నాయని చెబుతున్నారు. ప్రభుత్వం ఆమోదం రాగానే తిరుపతి గ్రేటర్ సిటీగా మారనుంది.ఆంధ్రప్రదేశ్‌లో మరో నగరం గ్రేటర్ సిటీగా మారుతోంది. గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలకు తిరుపతి నగరపాలక సంస్థ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు తిరుపతి నగరం విస్తీర్ణం 30.17 చ.కి.మీ నుంచి 283.80 చ.కి.మీకి పెరుగుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు.. తిరుపతి మహా నగరపాలికలో తిరుపతి గ్రామీణ, చంద్రగిరి, రేణిగుంట, ఏర్పేడు మండలాల్లోని 63 గ్రామ పంచాయతీలను విలీనం చేయాలని జిల్లా యంత్రాంగం ఈ ప్రతిపాదనలు చేసింది. ఈ మేరకు తిరుపతి గ్రేటర్ తీర్మానాన్ని ప్రభుత్వ ఆమోదం కోసం పంపుతున్నట్లు మేయర్ డాక్టర్ శిరీష ప్రకటించారు.ఎస్వీయూ సెనేట్ హాల్లో జరిగిన కౌన్సిల్ సమావేశంలో, కమిషనర్ ఎన్.మౌర్య 108 అంశాలతో కూడిన ఎజెండాను ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలకు కౌన్సిల్



ఆమోదం లభించింది. ఈ విస్తరణతో తిరుపతి నగరం విస్తరించనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల తిరుపతి పర్యటనలో నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఈ విస్తరణ అవసరమని సూచించారు. ఈ సూచనల మేరకు జిల్లా యంత్రాంగం గ్రామ పంచాయతీలను విలీనం చేసే ప్రతిపాదనలను రూపొందించింది. ఈ ప్రతిపాదనలు ప్రభుత్వ ఆమోదం పొందిన తర్వాత గ్రేటర్ తిరుపతి ఏర్పడనుంది.గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలు తాత్కాలికంగా వాయిదా వేయాలని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. చంద్రగిరి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యేల అభిప్రాయాలు తెలుసుకుని, మరిన్ని పంచాయతీలను విలీనం చేయాలని కోరారు. అయితే వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు దీనికి అంగీకరించలేదు.. వారు వెంటనే ఓటింగ్‌కు డిమాండ్ చేశారు. మేయర్ శిరీష కో ఆప్షన్ సభ్యులు, ఎంపీ, ఎమ్మెల్సీల అభిప్రాయాలను సేకరించారు. ఎక్కువమంది సభ్యులు గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనకు మద్దతు ఇవ్వడంతో మెజారిటీ సభ్యుల ఆమోదంతో గ్రేటర్ ప్రతిపాదనలను ఆమోదించినట్లు మేయర్ శిరీష ప్రకటించారు.తిరుపతి నగరం గ్రేటర్‌గా మారనుంది. ప్రస్తుతం 30 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న తిరుపతి, గ్రేటర్‌గా మారితే 284 చదరపు కిలోమీటర్లకు విస్తరిస్తుంది. జనాభా కూడా 4.50 లక్షల నుండి 7.50 లక్షలకు పెరుగుతుంది. వార్షిక ఆదాయం రూ.149 కోట్ల నుండి రూ.182 కోట్లకు చేరుకుంటుంది. చంద్రగిరి, రేణిగుంట వంటి పెద్ద పంచాయతీలు తిరుపతిలో కలిసిపోతాయి. నగరం విమానాశ్రయం దాటి, వికృతమాల వరకు విస్తరించనుంది. ఈ విస్తరణతో తిరుపతి మరింత అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఈ మార్పులతో తిరుపతి రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి. అయితే గ్రేటర్ తిరుపతి ఏర్పాటు విషయంలో భౌగోళికంగా ప్రజలకు గానీ, అధికార యంత్రాంగానికి గానీ అసౌకర్యం కలగని రీతిలో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆ మేరకే గ్రేటర్ తిరుపతికి ప్రతిపాదనలు పంపారు.

# ఏపీలో కొత్త పొత్తులు

**విజయవాడ :** ఏపీలో కమ్యూనిస్టులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో జత కడతారా? అందుకు జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా ఉన్నారా? రెండువైపుల నుంచి చర్చలు మొదలయ్యాయా? రెండు వైపులా ఇది ఆవశ్యమా? పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ప్రస్తుతం ఏపీలో కూటమి ప్రభుత్వం ఉంది. ఎన్డీఏలో తెలుగుదేశంతో పాటు జనసేన భాగస్వామ్య పక్షాలు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో బిజెపి ఉంది. వైసిపి ఒంటరి పోరాటం చేస్తోంది. జాతీయస్థాయిలో ఇండియా కూటమి లో కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో తటస్థ వైఖరి అనుసరిస్తోంది. కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకించి బిజెపి విషయంలో సానుకూలంగా ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో ఒంటరి పోరాటం కంటే వామపక్షాలతో పొత్తు పెట్టుకోవడమే మేలన్న నిర్ణయానికి జగన్ వచ్చినట్లు ప్రచారం నడుస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా సిపిఎం జగన్ విషయంలో సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. సిపిఎం ప్రధాన కార్యదర్శిగా ఉన్న మధు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేత. ఆయన అసలు పేరు మధుసూదన్ రెడ్డి గా తెలుస్తోంది. జగన్మోహన్ రెడ్డికి బంధువు అవుతారని కూడా ప్రచారంలో ఉంది. జగన్మోహన్ రెడ్డి సీఎం గా ఉన్న సమయంలో మధు అనారోగ్యానికి గురైతే పరామర్శించారు. అటు తరువాత సిపిఎం అనుబంధ పత్రికకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున భారీగా ప్రకటనలు కూడా వచ్చాయి. దీంతో గత పదేళ్లుగా జగన్ విషయంలో సిపిఎం పెద్దగా సౌండ్ చేయలేదు. కానీ సిపిఐ మాత్రం గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా గట్టిగానే స్టేట్మెంట్లు ఇచ్చిందిమారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో జగన్ పొత్తుల విషయంలో పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఒంటరి పోరాటం చేయడం సాహసమే. అందుకే వామపక్షాలతో పొత్తు పెట్టుకోవడం మేలన్న నిర్ణయానికి జగన్ వచ్చినట్లు తెలుస్తోంది. తాజాగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా కడప జిల్లాకు చెందిన ఈశ్వరయ్య ఎంపికయ్యారు. దీని వెనుక పొత్తు స్నేహం ఉన్నట్టు ప్రచారం సాగుతోంది. అయితే బిజెపికి జగన్ సానుకూలంగా ఉంటారు. ఇండియా కూటమికి వ్యతిరేకంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తున్నారు. అలాగే చంద్రబాబు పట్ల వామపక్షాలకు ఆ స్థాయిలో వ్యతిరేకతలేదు. కానీ ఇప్పుడు ఏపీలో రాజకీయ ఉనికి చాటుకోక తప్పదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ కంటే ఏపీలో వైసీపీ బలంగా ఉంది. అందుకే ఆ పార్టీతో స్నేహం కుదుర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నాయి వామపక్షాలు.ఇప్పటివరకు ఒంటరి పోరాటం అన్నది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నినాదం. దమ్ముంటే ఒంటరిగా పోటీకి రండి అంటూ టిడిపి తో పాటు జనసేనకు సవాల్ విసురుతూ వస్తోంది వైసిపి. 2014, 2019 ఎన్నికల్లో ఇదే వామపక్షాలు ఉన్న జగన్ పట్టించుకోలేదు. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత వామపక్షాల ఉద్యమాన్ని అణచివేశారు జగన్. అడుగడుగునా వారిని అవమానించారు. అటువంటి వామపక్షాలు ఇప్పుడు జగన్తో జతకలుస్తాయి అన్నది అనుమానమే. అయితే ఇప్పుడు పొత్తు ఇరువర్గాలకు అనివార్యం. ఆపై కూటమి ప్రభుత్వం బలంగా ఉంది. అందుకే ఇప్పుడు ఆ రెండు పక్షాలు కలుస్తాయని ప్రచారం నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

## మొంథా బీభత్సం

-మొదటిపేజీ తరువాయి

నేలకొరిగిన చెట్లను, స్తంభాలను తొలగించే పనుల్లో నిమగ్నమయ్యాయి. ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. కాకినాడ, మచిలీపట్నం మధ్య నర్సాపురం సమీపంలో మొంథా తుపాను తీరాన్ని దాటినట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. ఆ తర్వాత క్రమంగా బలహీనపడి తీవ్ర వాయుగుండంగా, ఆపై వాయుగుండంగా మారింది. ఇది వాయవ్య దిశగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా పయనించి రాబోయే ఆరు గంటల్లో అల్పపీడనంగా బలహీనపడనుందని అధికారులు వెల్లడించారు.

**జిల్లాల్లో తీవ్ర నష్టం**

ఈ తుపాను కారణంగా కోస్తా జిల్లాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఒక్క కోనసీమ జిల్లాలోనే 20 వేల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నదని వ్యవసాయ మంత్రి కె. అచ్చెన్నాయుడు తెలిపారు. విజయవాడలో భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. బాపట్ల జిల్లాలో ఓ పుణ్యక్షేత్రం వద్ద వరద నీటిలో చిక్కుకున్న 20 మందిని పోలీసులు సురక్షితంగా కాపాడారు. పల్నాడు జిల్లా తిమ్మాపురం వద్ద కోల్‌కతా–చెన్నై జాతీయ రహదారి (%చీఎ%-16)పైకి వరద నీరు చేరడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. కొండచరియలు విరిగిపడటంతో శ్రీశైలం ఘాట్ రోడ్డును అధికారులు మూసివేశారు. ప్రకాశం జిల్లా వెలిగొండ ప్రాజెక్టులోని రెండు టన్నెళ్లలోకి వరద నీరు చేరడంతో, అక్కడ పనిచేస్తున్న 200 మంది సిబ్బందిని సురక్షితంగా బయటకు తరలించారు. నంద్యాల జిల్లాలో కుందూ నది, మద్దిలేరు, చామ కాల్వ వాగులు పొంగిపొర్లుతున్నాయి.

**ప్రభుత్వ సహాయక చర్యలు, సీఎం పర్యటన**

ముఖ్యమంత్రి చంద్రబాబు కోనసీమ జిల్లాలోని ఉడెలరేవులో పర్యటించి, తుపాను నష్టాన్ని పరిశీలించారు. అనంతరం ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. అంతకుముందు మంత్రులు, జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, సహాయక చర్యలపై కీలక సూచనలు చేశారు. గత నాలుగు, ఐదు రోజులుగా సమర్థంగా చర్యలు తీసుకోవడం వల్లే నష్టాన్ని తగ్గించగలిగామని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, ప్రభుత్వం బాధితులను ఆదుకునేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న వారికి ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున ఆర్థిక సాయం అందించనుంది. ఒక కుటుంబంలో ముగ్గురి కంటే ఎక్కువ సభ్యులుంటే గరిష్టంగా రూ.3,000 అందిస్తారు. మొత్తం 75,000 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. వీరితో పాటు మత్స్యకారుల కుటుంబాలకు 25 కిలోల బియ్యం (చేనేత, మత్స్యకారులకు 50 కిలోలు), కిలో కందిపప్పు, లీటరు పామాయిల్, కిలో చొప్పున ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, చక్కెరను ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## మరో 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "రాబోయే 48 గంటల పాటు అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి. తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని గృహాలు, వాణిజ్య సముదాయాలకు వందశాతం విద్యుత్ సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలి. భారీ వర్షాల కారణంగా రహదారులపై పేరుకుపోయిన మట్టి, బురదను తొలగించేందుకు అగ్నిమాపక శాఖ చర్యలు తీసుకోవాలి" అని ఆదేశించారు. పంట నష్టం అంచనాలను వెంటనే రూపొందించాలని, దెబ్బతిన్న పంటలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని లోకేశ్ సూచించారు. మొంథా తీవ్ర తుపాను కారణంగా సంభవించిన ప్రాణ నష్టం, దెబ్బతిన్న నిర్మాణాలపై పూర్తి నివేదిక అందించాలని కోరారు. వర్షాల ధాటికి దెబ్బతిన్న వంతెనలు, కల్వర్టులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. చెరువులు, కుంటలు, కాలువ గట్లను పటిష్టపరిచేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. "అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. పాముకాటుకు ఉపయోగించే యాంటీ వీనం ఔషధాలను అన్ని ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచాలి. ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. తుపాను బాధితులు, మత్స్యకారులకు అవసరమైన నిత్యావసర సరకులను వెంటనే పంపిణీ చేయాలి" అని లోకేశ్ అధికారులను ఆదేశించారు.

## ఏపీలో ఆల్ ఇన్ వన్ యాప్

POWER LINE OUR LIFE LINE
SD
విద్యుత్ శక్తి మన జీవన శక్తి

**ఒంగోలు :** విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏపీఎస్పీడీసీఎల్ ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా బిల్లు చెల్లింపులు, కొత్త కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవడం సులభం కానుంది. అంతేకాకుండా.. ఇంట్లో ఉండే ఎలక్ట్రానిక్ ఉపకరణాలు ఎంత కరెంటు ఉపయోగిస్తున్నాయో ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. ఏమైనా సందేహాలు ఉంటే అధికారులతో నేరుగా సంప్రదించే అవకాశం ఈ యాప్ ద్వారా కల్పించారు. కాగా ఇటీవల, విద్యుత్ సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ అధికారులను హెచ్చరించారు.విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త సాంకేతికతను ఉపయోగిస్తోంది. వినియోగదారుల సమస్యలను మరింత వేగంగా, సమర్థంగా పరిష్కరించడానికి ఏపీఎస్పీడీసీఎల్ యాప్‌లో ప్రత్యేక ఫీచర్లు అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్‌ను ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లలో.. ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీనిద్వారా వచ్చిన సమస్యలను విద్యుత్తు శాఖ అధికారులు పరిశీలిస్తారు. అనంతరం వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తారుయాప్ ద్వారా విద్యుత్ బిల్లులు సులభంగా చెల్లించొచ్చు. బిల్‌పే అనే ఆప్షన్ ద్వారా సర్వీసు నంబరు, మొబైల్ నంబర్ ఎంటర్ చేస్తే.. వినియోగదారులు వాడిన యూనిట్లు.. చెల్లించాల్సిన నగదు.. బిల్ లెడ్జర్ వివరాలు ప్రత్యక్షమవుతాయి. అనంతరం పేమెంట్ చేయాల్సి ఉంటుంది. ఇక కొత్త విద్యుత్ కనెక్షన్ కోసం అప్లికేషన్ కూడా చేసుకోవచ్చు. అందుకోసం అన్ని వివరాలను యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ దరఖాస్తును అధికారులు పరిశీలించి కొత్త కనెక్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటారు. కాగా, ఇంట్లో ఏయే ఎలక్ట్రానిక్ పరికరాలు ఎంత విద్యుత్తు వినియోగిస్తున్నాయో.. ఈ యాప్‌లో ఉన్న ఎనర్జీ కాలిక్యులేటర్ ద్వారా తెలుసుకోవచ్చు. నెలవారీ విద్యుత్తు మీటరు రీడింగ్ వివరాలు ఎంటర్ చేస్తే.. ఆ సమాచారం కనిపిస్తుంది. అంతేకాకుండా, కరెంట్ ఆదా చేయడానికి కూడా ఈ యాప్‌లో సలహాలు, సూచనలు ఉంటాయి. విద్యుత్ అధికారుతో కూడా నేరుగా మాట్లాడి సమస్యలు తెలిపే వెసులుబాటు ఈ యాప్‌లో ఉంది.సూపర్ యాప్ ద్వారా కస్టమర్ సేవలు కూడా అందిస్తోంది ఏపీఎస్పీడీసీఎల్. వినియోగదారులు తమ సమస్యలను ఈ యాప్‌లో పొందుపరచొచ్చు. విద్యుత్తు శాఖ అందిస్తున్న సేవలపై ఫీడ్‌బ్యాక్ కూడా ఇవ్వొచ్చు. సంతృప్తి లేదా అసంతృప్తి తెలియజేయొచ్చు. వినియోగదారుల పరిధిలోని అధికారుల ఫోన్ నంబర్లు ఈ యాప్‌లో ఉంటాయి. వారికి ఫోన్ చేసి సందేహాలు అడిగి తెలుసుకోవచ్చు. అంతేకాకుండా వినియోగదారులకు సంబంధించిన టారిఫ్ వివరాలు కూడా యాప్‌లో ఉంటాయి.విద్యుత్ వినియోగదారులకు మెరుగైన, సత్వర సేవలను అందించాలని ఇటీవల ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివ శంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అక్టోబర్ 22న ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో 9 సర్కిళ్ల సూపరింటెండింగ్ ఇంజినీర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో నిర్వహించారు. వినియోగదారుల మన్ననలు పొందేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. సంస్థ పరిధిలోని 410 సెక్షన్లలో వినియోగదారులకు అందుబాటులో ఉంటూ నిరంతర విద్యుత్ సరఫరా, లో ఓల్టేజ్ సమస్య లేకుండా చేయడానికి అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామని శివ శంకర్ వార్నింగ్ ఇచ్చారు.

# ఉద్యోగ కల్పనకు చిన్న పరిశ్రమలే దిక్కు!

ప్రపంచవ్యాప్తంగా మైక్రో, స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్‌లే ఆర్థిక అభివృద్ధి పరంగా మొత్తం పారిశ్రామిక రంగానికి ఇంజన్‌లాగా పనిచేస్తున్నాయని ఆర్థికవేత్తలు గుర్తించారు. 145 కోట్ల మంది జనాభా గల మన దేశంలో పేదరికం పోవాలన్నా, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నా, ఆదాయ అసమానత్వం తగ్గాలన్నా.. సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఎంఎస్ఎంఇ ల అభివృద్ధితోనే సాధ్యం. మన దేశంలో ఎప్పటి నుంచో అంటే 1905 స్వదేశీ ఉద్యమం ద్వారా చేపట్టిన కుటీర పరిశ్రమల స్వదేశీ ఉత్పత్తులను అభివృద్ధి పరచుకునేందుకు ఆనాడు స్వాతంత్ర్య సంగ్రామాన్నే నడిపించడం జరిగింది. ఈఎంఎస్ఎంఇ ల ద్వారా నేడు మనదేశంలో 97% ఉద్యోగ కల్పన జరుగుతున్నది. భారీ పరిశ్రమల ద్వారా కేవలం 3 శాతం మాత్రమే ఉద్యోగిత ప్రజలకు లభిస్తున్నది. కుటీర పరిశ్రమల రంగంలో ప్రస్తుతం దేశంలో 6.3 కోట్ల సంస్థలు ఎనిమిది వేల రకాల ఉత్పత్తులను చేస్తూ మన స్థూల జాతీయ ఉత్పత్తికి 30 శాతం కల్పిస్తున్నాయి. దేశ పారిశ్రామిక ఉత్పత్తిలో ఇది 33 శాతంగా ఉంది. ఈ పరిశ్రమలన్నీ అసంఘటిత రంగంలో ఉన్నాయి. వీటిని సంఘటిత పరచి ఆర్థిక పరమైన సాంకేతిక పరమైన తదితర సబ్సిడీలు కల్పిస్తే చిన్న తరహా పరిశ్రమలు ఉపాధి కల్పనలో ఆదాయాలు పెంపొందించడంలో దేశంలో ప్రధానమైన పాత్ర పోషిస్తాయి. అభివృద్ధి అంటే అందరి వృద్ధి.. అంతేగాని కొందరి వృద్ధి మాత్రం కాదని గాంధీజీ అన్నారు. దేశ ఆదాయం ఎంత అనేది ముఖ్యం కాదు.. ప్రజలకు కనీస అవసరాలు అయినా తిండి, బట్ట, విద్య, వైద్యం ఏ మేరకు పొందగలుగుతున్నారు అనేది ముఖ్యం అన్నారు. ప్రభుత్వాలు ప్రజల సేవకులుగా పనిచేయాలి కానీ.. పెత్తందారులుగా ప్రజలపై జులుం చేయించకూడదు అన్నారు. ప్రజల కనీస అవసరాలు తీర్చే విధంగా పాలన చేసేదే రాజ్యం. గాంధీజీ ప్రకారం పెట్టుబడిదారీ వ్యవస్థ నిరుద్యోగాన్ని నిర్మూలించలేదు. పరిపాలన విధానాలు చట్టాల ద్వారా అందరికీ క్షేమం అనిపించేదే రాజ్యం. 1920లో బ్రిటిష్ పెట్టుబడిదారులను వ్యతిరేకించిన భారతీయ పెట్టుబడిదారులు తర్వాత వారితో లాలూచీ పడ్డారు. అందుకే స్వదేశీ, విదేశీ ఫైనాన్స్ పెట్టుబడిదారులు చారిత్రక నేపథ్యం తెలుసుకోకుండా.. వారి స్వలాపేక్ష విధానాన్ని అర్థం చేసుకోకుండా మన ఆర్థిక వ్యవస్థను పెట్టుబడిదారులకు అప్పగించడం ఎంతవరకు సమంజసమో? పాలకులు ఆలోచించాలి. తాము ప్రభుత్వాన్ని నడిపిస్తున్నది ప్రజల కోసమా, పెట్టుబడిదారుల కోసమా? అన్న ప్రశ్న వేసుకోవాలి. రోజురోజుకు ప్రస్తుత పాలకులు గాంధీజీ ఆర్థిక విధానాలకు ఎంత దూరం అవుతున్నారో గమనించాలి. పెద్ద పరిశ్రమల్లో కోటి రూపాయల పెట్టు బడికి ఒకరికి ఉద్యోగం వచ్చేదే కష్టం.






అదే కోటి రూపాయలను చిన్న తరహా కుటీర పరిశ్రమలో పెడితే పదిమందికి పైగానే ఉద్యోగాలు కల్పించవచ్చు. దేశం అభివృద్ధి చెందాలంటే పెద్ద ప్రాజెక్టులు మాత్రమే కాదు చిన్న పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందాలి. కానీ ప్రభుత్వాలు దృష్టి అంతా పెద్ద పరిశ్రమల వైపే పోతుంది. నేటి ఆర్థిక విధానాలన్నీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో జరిగి ఉత్పత్తులు గణనీయంగా పెరిగినప్పటికీ మానవ శ్రేయస్సు పెంపొందించలేకపోవడం శోచనీయం. పెద్ద పరిశ్రమలకు అంతర్జాతీయ సంస్థలకు ఒకదాని తర్వాత ఒకదానికి ప్రోత్సాహకాలు, సబ్సిడీలు, భూములు, టారిఫ్‌లు, రాయితీలు లభిస్తున్నాయి. అదే సమయంలో కోట్లాది ఉద్యోగాలు కల్పించే ఎంఎస్ఎంఈలు (చిన్న, మధ్య తరహా కుటీర పరిశ్రమలు) ప్రోత్సాహ లు లేక మూతపడుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో పెద్ద ప్రాజెక్టులకు ప్రభుత్వం అంది స్తున్న అనేక ప్రోత్సాహకాలు ఈ చిన్న పరిశ్రమలకు కూడా ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వాలు కేటాయించే భూముల్లో 80 శాతానికి పైగా భూములు మెగా ప్రాజెక్టులకు భారీ పరిశ్రమలకు దక్కుతున్నాయి. చిన్న పరిశ్రమలు భూమి కోసం సంవత్సరాలు తరబడి ప్రభుత్వ ఆఫీసులో చుట్టూ తిరగాల్సి వస్తోంది. అలాగే పెద్ద పరిశ్రమల వారికి విద్యుత్ ఛార్జీలలో రాయితీలు, సర్దుబాట్లు, సత్వర కనెక్షను, అభివృద్ధి చార్జీల మినహాయింపు తదితర ప్రోత్సాహకాలు లభిస్తున్నాయి. ఉత్పత్తి పద్ధతులు, ఎంపిక, ఉద్యోగ కల్పన ఆవశ్యకతను పాలకులు గుర్తించకపోతే పారిశ్రామిక పాలనాపరమైన విధానాలు ఇలాగే ఉంటాయి. ప్రతి సంవత్సరం వందల ఎంఎస్ఎంఈ యూనిట్లు మూతబడుతున్నాయి. దీనికి కారణాలు మార్కెట్‌తో పోటీ చెల్లింపులు ఆలస్యం, ఫైనాన్స్ లోపం బ్యాంకుల కఠిన విధానాలు, పెరిగిన విద్యుత్ ఛార్జీలు. పెద్ద కార్పొరేట్లకు ఓటిఎస్ అప్పు మాఫీలు లభిస్తే ఎంఎస్ఎంఈలకు అలాంటి అవకాశాలు లేవు. ప్రతి బడ్జెట్‌కు ముందు ప్రభుత్వం, చాంబర్ ఆఫ్ కామర్స్ ఆర్థిక నిపుణులతో చర్చలు చేస్తుంది. కానీ ఎంఎస్ఎంఈ యాజమాన్యాలు, రోజువారీ పోరాటం చేస్తున్న పరిశ్రమలు గ్రామీణ పారిశ్రామిక వేత్తలకు ఆ అవకాశం లేదు. ఎంఎస్ఎంఈలే భారత ఆర్థిక స్వరూపానికి పునాది అని గాంధీజీ ఆనాటి అభిప్రాయం. ఈ రోజుకి కూడా ఈ చిన్న తరహా కుటీర పరిశ్రమలు రిజిస్టర్ కాబడినవి మనదేశంలో 5.93 కోట్ల యూనిట్లు ఉన్నాయి. వీటిలో 25 కోట్ల మంది పనిచేస్తున్నారు. ఇవి చేసే ఉత్పత్తులలో, మన విదేశీ వాణిజ్యంలో 45.73 శాతంగా ఉన్నది. అయితే నేడు కష్టాల్లో ఉన్న ఎంఎస్ఎంఈ యాజమాన్యాల ఇబ్బందులు ప్రభుత్వం వినాలి. వాస్తవ పరిస్థితుల ఆధా రంగా ఎంఎస్ఎంఈల అభివృద్ధికి పాల సీలు రూపొందించాలి. అప్పుడే మన ప్రధాని కోరుకున్నట్లుగా నిజమైన ఆత్మ నిర్భర్ భారత్, మేకిన్ ఇండియా పథకాలు విజయవంతం అవుతాయి.

# భారతదేశ అణు శక్తి పితామహుడు

హోమీ జహంగీర్ భాభా భారతదేశ అణు శక్తి రంగానికి పునాది వేసిన గొప్ప శాస్త్రవేత్త. భారత దేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత, అణుశక్తిని శాంతియుత విధానాల్లో వాడేలా మార్గదర్శకత్వం చేసిన శాస్త్రవేత్తగా గుర్తింపు పొందాడు. ఆయన భారత దేశపు అణు శక్తి పితామహుడు అని సత్కరించ బడ్డాడు. హోమీ భాభా 1909 అక్టోబరు 30 న బొంబాయి లోని (ముంబై) సంపన్న పార్సీ కుటుంబంలో జన్మించాడు. చిన్నప్పటి నుంచే ఆయనకు చదువు, శాస్త్రాల మీద ఆసక్తి ఉండేది. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ఆయన చదువులో ప్రతిభ చూపాడు. హోమీ భాభా తన ఉన్నత విద్య కోసం ఇంగ్లాండ్‌లోని కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాల యానికి వెళ్లాడు. అక్కడ రాధర్‌ఫోర్డ్ లేబొరేటరీలో శాస్త్రవేత్తలతో కలిసి కేంద్రక భౌతిక శాస్త్రం రంగంలో తన పరిశోధనలను ప్రారంభిం చాడు. కేంబ్రిడ్జ్‌లో ఉన్నత స్థాయి విద్యను పొందిన తరువాత, ఆయన పరిశోధనల్లో అంతర్జాతీయ గుర్తింపు పొందాడు. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో, భాభా అమెరికాలోని మాంహట్టన్ ప్రాజెక్ట్‌లో కూడా పాల్గొన్నాడు. ఈ ప్రాజెక్ట్ ప్రపంచపు మొట్టమొదటి అణుబాంబు అభివృద్ధికి సంబంధించింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆయనకు అణు శక్తి రంగంలో ఉన్న విస్తృత అవకాశాలపై అవగాహన పెరిగింది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత భాభా భారత దేశానికి తిరిగి వచ్చాడు. దేశానికి సేవ చేయాలనే తపనతో, భారత దేశంలో శాస్త్రీయ పరిశోధనలు అభివృద్ధి చెందాలన్న ఆశయంతో ముందుకు సాగాడు. దేశంలో సాంకేతిక రంగాన్ని అభివృద్ధి చేయడం కోసం భాభా తాటా ట్రస్ట్ సహకారంతో టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ ను 1945లో స్థాపించాడు. ɹ×ఖీ= భారతదేశంలో ప్రాథమిక శాస్త్ర, భౌతిక శాస్త్ర, అంతరిక్ష పరిశోధనలు మొదలైన రంగాల్లో ముఖ్య భూమికను పోషించింది. 1948లో భారత దేశం అణు శక్తి రంగంలో ముందుండాలని భావించి అణుశక్తి కమిషన్ను స్థాపించాడు. ఈ కమిషన్ ద్వారా అణుశక్తి పరిశోధనలకు బలమైన పునాది వేసి, శాంతియుత ప్రయోజనాల కోసం అణుశక్తి వినియోగం ఎలా ఉండాలో ప్రణాళికలు రూపొందించాడు. ఆయన అణుశక్తిని విద్యుత్ ఉత్పత్తి, వైద్యం, వ్యవ సాయం వంటి రంగాల్లో వినియోగించడానికి మార్గద˘ర్శకత్వం అందించాడు. 1954లో, ముంబై సమీపంలోని ట్రాంబేలో భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్‌ను స్థాపించాడు. ఈ సంస్థ అణుశక్తి పరిశోధనలకు కేంద్రంగా మారింది. దీూ=జ ద్వారా స్వదేశీ అణు శక్తి పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి ఆయా విధానాలను అనుసరించి, అణు శక్తిని విద్యుత్ ఉత్పత్తిలో వినియోగించే విధంగా ప్రణాళికలు రూపొందించాడు. భాభా అణుశక్తి రంగంలో స్వయం సమృద్ధిని కోరుకున్నాడు. ఆయన ప్రణాళికలు భారతదేశం అణుబాంబును అభివృద్ధి చేయడానికి బాటలు వేశాయి. భారత దేశానికి అత్యవసర సమయంలో సైనిక శక్తిని ప్రదర్శించడానికి అణు శక్తి అవసరమని, అలాగే దీన్ని శాంతియుత కార్యక్రమాల్లో కూడా ఉపయోగించవచ్చని ఆయన భావించాడు. భారత దేశానికి అణు శక్తి రంగంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయనను పద్మభూషణ్ పురస్కారంతో గౌరవించింది. ఇది భారత శాస్త్రజ్ఞులకు ఆయన అందించిన ప్రేరణకు గుర్తింపు లాంటిది. భారతదేశపు అణు శక్తి కార్యక్రమానికి చేసిన కృషిని గుర్తిస్తూ, ఆయనను భారతదేశపు అణు శక్తి పితామహుడు అని సత్కరించారు. ఆయన నిరంతరం శాస్త్రీయ అభివృద్ధి కోసం ప్రయత్నించి, దేశానికి శక్తి స్వావలంబనను అందించే ప్రయత్నం చేశారు. భాభా స్థాపించిన ɹ×ఖీ=, దీూ=జ సంస్థలు ఇప్పటికీ భారతదేశంలో శాస్త్రీయ పరిశోధనలకు ప్రధాన కేంద్రాలుగా ఉన్నాయి. ఆయన అభిప్రాయాలే దేశానికి శక్తి, శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఉన్నత స్థితిని తెచ్చాయి. భారతదేశం అణు శక్తి రంగంలో ప్రగతిని సాధించడానికి ఆయన చూపిన మార్గం నేటి వరకు మార్గదర్శకంగా నిలిచింది. హోమీ జహంగీర్ భాభా భారతదేశంలో అణు శక్తి రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాడు. ఆయన దృష్టి, పట్టుదల, మరియు శాస్త్రీయ దార్శనికత భారతదేశాన్ని అణు శక్తి రంగంలో ప్రపంచ పటంలో నిలిపింది. భారతదేశ అణు శక్తి పితామహుడు హోమీ జహంగీర్ బాబా.

# వ్యర్థ జలాల పునర్వినియోగమే భవిష్యత్తు

మన దేశంలో నీటి సంక్షోభం ఎంత తీవ్రంగా ఉందో గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం, భారతదేశంలోని 21 ప్రధాన నగరాల్లో 2020 నాటికే భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ఇది సుమారు 100 మిలియన్ల ప్రజల జీవితాలపై ప్రభావం చూపింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం, భారతదేశంలోని పట్టణ ప్రాంతాలు ప్రతిరోజూ సుమారు 72,368 మిలియన్ లీటర్ల మురుగు నీటిని ఉత్పత్తి చేస్తున్నాయి. అయితే, దీనిలో కేవలం 31% నీటిని శుద్ధి చేసే సామర్థ్యం మాత్రమే మనకు ఉంది. ఇది కేవలం పర్యావరణ సమస్య మాత్రమే కాదు, మన భవిష్యత్తు మనుగడకు సంబంధించిన అంశం. ఈ నేపథ్యంలో సాంకేతికతతో అద్భుతాలు సృష్టిస్తూ వ్యర్థ జలాల నిర్వహణలో అనేక దేశాలు విప్లవాత్మకమైన మార్పులు సాధించి, మనకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. నీటి వనరులు చాలా తక్కువగా ఉన్న ఇజ్రాయెల్, వ్యర్థ జలాల పునర్వినియోగంలో ప్రపంచానికే గురువుగా నిలుస్తోంది. ఆ దేశం తన వ్యర్థ జలాల్లో దాదాపు 90% శుద్ధి చేసి, వ్యవసాయానికి ఉపయోగిస్తోంది. సాంకేతికత వారు మెంబ్రేన్ బయోరియాక్టర్, రివర్స్ ఆస్మోసిస్ వంటి అత్యాధునిక సాంకేతికతలను ఉపయోగిస్తారు. ఈ ప్రక్రియలో, నీటిలోని మలినాలను, సూక్ష్మజీవులను, రసాయనాలను తొలగించి, వ్యవసాయానికి సురక్షితమైన నీటిని అందిస్తారు. బిందు సేద్యంతో ఈ నీటిని పొదుపుగా



వాడి, ఎడారి లాంటి ప్రాంతాల్లో కూడా పచ్చని పంటలు పండిస్తున్నారు. భూమి కొరత, సహజ నీటి వనరులు లేని సింగపూర్, తన నీటి అవసరాల కోసం మలేషియాపై ఆధారపడేది. కానీ, 'న్యూవాటర్' అనే బ్రాండ్‌తో వారు తమ వ్యర్థ జలాలను అత్యంత ఉన్నత ప్రమాణాలతో శుద్ధి చేసి, తాగడానికి కూడా యోగ్యంగా మార్చుకున్నారు. ఈ ప్రక్రియలో మూడు ప్రధాన దశలు ఉంటాయి మైక్రో ఫిల్ట్రేషన్, రివర్స్ ఆస్మోసిస్, అతి నీలలోహిత కిరణాలతో శుద్ధి చేయడం. ఈ నీటిని పరిశ్రమలకు, శీతలీకరణ వ్యవస్థలకు, పరోక్షంగా తాగునీటి సరఫరాకు కూడా ఉపయోగిస్తున్నారు. ఇది వారి జల భద్రతకు వెన్నెముకగా మారింది. జర్మనీ వ్యర్థ జలాల శుద్ధిలో కఠినమైన ప్రమాణాలను పాటిస్తుంది. అక్కడ కేంద్రీకృత శుద్ధి ప్లాంట్‌లతో పాటు, చిన్న కమ్యూనిటీలు, పరిశ్రమల కోసం వికేంద్రీకృత ప్లాంట్‌లను కూడా ప్రోత్సహిస్తారు. సాంకేతికత వారు సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్స్ వంటి టెక్నాలజీలను వాడి, తక్కువ ఖర్చుతో, సమర్థవంతంగా నీటిని శుద్ధి చేస్తున్నారు. దీనివల్ల రవాణా ఖర్చులు తగ్గి, స్థానికంగానే నీటిని పునర్వినియోగించుకునే అవకాశం కలుగుతుంది. భూగర్భ జలాలను పెంచడానికి, వర్షపు నీటిని ఒడిసి పట్టడానికి భారతదేశంలో ఈకో బ్లాక్స్ డ్రెయిన్ అనే ఒక అద్భుతమైన, పర్యావరణ అనుకూలమైన సాంకేతికత ప్రాచుర్యం పొందుతోంది. ఈకో బ్లాక్స్ అనగా ఇవి పోరస్ కాంక్రీట్ లేదా పర్వియస్ కాంక్రీట్‌తో తయారు చేయబడిన ప్రత్యేకమైన బ్లాక్‌లు. సాధారణ కాంక్రీటులా కాకుండా, ఈ బ్లాక్‌ల మధ్య చిన్న చిన్న సూక్ష్మ రంధ్రాలు ఉంటాయి. ఈ రంధ్రాల ద్వారా నీరు సులభంగా భూమిలోకి ఇంకిపోతుంది. ఇది వ్యర్థ జలాల నిర్వహణకు పరోక్షంగా సహాయపడుతుంది. ఇలా నిర్మించిన డ్రెయిన్‌లు లేదా ఫుట్‌పాత్‌లపై పడిన నీరు, ఆ రంధ్రాల ద్వారా నేరుగా భూమిలోకి ఇంకిపోతుంది. ఈ ప్రక్రియలో, మట్టి, ఇసుక పొరలు సహజ ఫిల్టర్‌లుగా పనిచేసి, నీటిలోని కొన్ని మలి నాలను తొలగిస్తాయి. ఇలా శుద్ధి చేసిన వ్యర్థ జలాలను డ్రెయిన్‌ల ద్వారా భూమిలోకి పంపించడం వల్ల, భూగర్భ జలాలు సురక్షితంగా, స్థిరంగా పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వాలు ఈకో బ్లాక్స్ వంటి స్థానిక ఆవిష్కరణలను ప్రోత్సహించడం చాలా అవసరం. ప్రతి నీటి బొట్టును కాపాడుకుంటూ, ప్రతి వ్యర్థపు నీటి చుక్కను పునర్వినియోగించుకుంటూ, మన భవిష్యత్ తరాలకు సురక్షితమైన జల భవిష్యత్తును అందిద్దాం.

## పంట నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలి : వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల

పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్):



మొంథా తుఫాను వల్ల గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీట మునిగి పంట నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని వైయస్సార్సీపి కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ బుధవారం ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి తుఫాన్ కారణంగా నీట మునిగిన పంట పొలాలను అధికారులు క్షేత్ర స్థాయి లో పర్యటించి నిష్పక్షపాతంగా పంట నష్టం సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక అందజేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు.ఈ వర్షాల వల్ల నియోజకవర్గం లో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు..1100 హెక్టార్లు సజ్జ పంట పూర్తిగా నీట మునిగి దెబ్బతిని నష్టం జరిగినట్లు తెలుస్తోందన్నారు.పత్తి పంట 200 హెక్టార్లు నీట మునిగి పూర్తిగా నష్టం జరిగిందన్నారు. సుమారు 1000 హెక్టార్లలో కంది పంట పూర్తిగా నీట మునిగిపోయింది. సుమారు 1000 హెక్టార్లలో మినుము,అలసంద పంటలు నీట మునిగియని దాదాపుగా 200 హెక్టార్లలో పొగాకు మరియు పండ్ల తోటలు మిరప, పుచ్చ,బొప్పాయి, ఇతర కూరగాయల పంట తోటలు వందల ఎకరాల్లో నష్టం జరిగినట్లు రైతులు తన దృష్టికి తెచ్చినట్లు ఆయన వెల్లడించారు..

## మెంథా తుఫాన్ బాధితులకు సహాయం చేసిన టిడిపి జనసేన బీజేపీ నాయకులు

పిడుగురాళ్ల టౌన్, రిపోర్టర్ శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్):



మెంథా తుఫాన్ ప్రభావంతో పిడుగురాళ్ల జంగాల కాలనీ సహా పలు ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఈ నేపథ్యంలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు గారి సహకారంతో పిడుగురాళ్ల పట్టణంలోని టిడిపి, జనసేన, బీజేపీ కూటమి నాయకులు బైపాస్ రోడ్డులో పర్యటించి బాధితులకు బియ్యం, కందిపప్పు, కూరగాయలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నష్టపోయిన కౌలు రైతులకు పంటల బీమా పరిహారం చెల్లించాలి

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు డిమాండ్**

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరుజిల్లా దెందులూరులో మొంథా తుఫాన్ వలన నష్టపోయిన కౌలు రైతులకు పంటల బీమా పరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు.బుధవారం దెందులూరు మండలంలోని సత్యనారాయణపురం, ఉండ్రాజవరం గ్రామాలలో పర్యటించి తుఫాను ప్రభావిత పంటలను పరిశీలించారు. నేల వాలిన వరి పంటను పరిశీలించి నష్టం వివరాలను రైతులను, కౌలు రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కట్టా భాస్కరరావు, కె. శ్రీనివాస్ మాట్లాడుతూ తుఫాను వలన పంటలు నష్టం జరిగి కౌలు రైతులు,పేద రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు వరికి రూ.30 వేలకు పైగా రైతులు పెట్టుబడి పెట్టారని, పాలు పోసుకుని గింజ తయారయ్యే దశలో తీవ్ర నష్టం జరిగిందని చెప్పారు. పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదన్నారు. పంట నష్టాల నమోదులో కౌలు రైతులకు అన్యాయం జరుగుతోందని విమర్శించారు. పంట నష్టాల నమోదు వెంటనే చేపట్టాలని కోరారు. పంటల బీమా పథకం వర్తింపజేసి ప్రీమియం చెల్లింపుతో నిమిత్తం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. భూపేంద్ర సింగ్ హుడా కమిటీ సిఫారసులు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సున్నా వెంకట్రావు, కౌలు రైతులు అనకాపల్లి శ్రీనివాసరావు, ఎం శివకృష్ణ,వి.ఫణీంద్ర, ఏ.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విహెచ్పి ఆధ్వర్యంలో ఘనంగా గోపాష్టమి వేడుకలు

**మంథని** : గోపాష్టమి ని పురస్కరించుకుని మంథని విశ్వ హిందూ పరిషత్ ప్రఖండ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో బుధవారం ఘనంగా గోపాష్టమి వేడుకలను నిర్వహించారు. గోవులకు పూలమాల వేసి హారతులు ఇచ్చి అరటి పండ్లు, పల్లి పిండి లాంటి ఆహారాన్ని తినిపించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. గోవులను సంరక్షిస్తున్న గో యజమాని ఎడ్ల శంకర్ ని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా విహెచ్పి నేతలు మాట్లాడుతూ ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు మొదటిసారిగా చెప్పులు లేకుండా గో సంరక్షణకు వెళ్ళాడని, ఆ రోజున తల్లి యశోద శ్రీకృష్ణుని చేతికి సంకల్ప దారాన్ని కట్టి కర్రలు మరియు నల్ల కమలం సమర్పించి గో సంరక్షణ కోసం అడవికి పంపిందన్నారు. ఆరోజు నుండే శ్రీకృష్ణుడిని గోపాల్ అని పిలుస్తారన్నారు. అయితే అలా శ్రీకృష్ణుడు వెళ్లిన రోజున కార్తీక శుక్లపక్ష అష్టమి తిథి ఉందని అప్పటి నుంచి ఈ తిథిని గోపాష్టమి అంటారని తెలిపారు. కార్తీక శుక్లపక్ష పాడ్యమి నుండి సప్తమి తిథి వరకు గోవర్ధన పర్వతానికి శ్రీకృష్ణుడు, గోరక్షకులు పూజ నిర్వహించారన్నారు. వాస్తవానికి భారతీయ సంస్కృతి అనేది గోసంస్కృతి యొక్క స్వరూపమని, హైందవ సంస్కృతిలో జరుపుకునే ప్రతి పండుగలలో గోవులను స్మరించుకుంటామన్నారు.

# అధిక వర్షాల వల్ల వివిధ పంటల్లో తీసుకునవలసిన చర్యలు

**కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):**



సి.బెళగల్ మండలంలోని మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ మొంతా తుఫాన్ ప్రభావంతో అధిక వర్షాలతో వివిధ రకాల పంటల్లో పాటించాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు తెలియజేశారు. ముఖ్యంగా పత్తి పంటలో తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తలను ప్రస్తుతం పత్తి పంట నందు కాయ పక్వదశ మరియు కాయ పగిలే మరియు పత్తితీత దశలో ఉందని అధిక వర్షాలతో పత్తి పంటలో నీరు నిలువ ఉండకుండా తీసేయాలని తెలిపారు. నీరు నిల్వ ఉండడం వల్ల కాయ రాలిపోతుందని తెలిపారు. దీన్ని నివారణకు పై పాటుగా ఒక లీటర్ నీటికి 10 గ్రాముల యూరియా మరియు 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ను కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. పత్తిలో కాయ కుళ్ళు మరియు ఆకుమచ్చ తెగులు నివారణకు 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా ఒక మిల్లి లీటర్ ప్రొపికొనజోల్ లేదా ఒక గ్రాము కప్టాన్ మరియు హెక్సా కొనజోల్ కలిపి పిచికారి చేసుకోవడం వల్ల కాయ కుళ్ళు తెగుళ్ల నివారించుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా వరి పంటలో అధికంగా నీరు ఉన్నప్పుడు పంట కాలువల ద్వారా ఎప్పటికప్పుడు బయటికి పంపించాలని తెలియజేశారు. వర్షం తగ్గిన తర్వాత 20 కిలోల యూరియా 20 కిలోల మీరట పొటాషిను కలిపి చల్లుకోవాలని తెలిపారు. ప్రస్తుతం వరి పంటలో అగ్గి తెగులు మరియు బ్యాక్టీరియా ఎండు తెగులు ఆశిస్తుందని తెలిపారు. దీని నివారణకు అగ్గి తెగులు నివారణకు ఒక లీటర్ నీటికి 0.6 గ్రాముల ట్రైసైక్లోజల్ మరియు బ్యాక్టీరియా ఎండు తెగులు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ మరియు మూడు గ్రాముల ప్లాంటోమైసిన్ ను కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎరువుల యాజమాన్యం నత్రజని ఎరువుల వాడకాన్ని నిలిపివేయాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం రబి సీజన్ సాగు అవుతున్నందున రబీలో సాగు చేసేటువంటి శనగ పంటలో విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం రాబోయే రెండు రోజుల వరకు తుఫాన్ కారణంగా వ్యవసాయ అధికారి పత్తి తీత పనులు మరియు వ్యవసాయ పనులను వాయిదా వేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది వివిఎ ఆసిఫ్ మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారుల సముదాయాల పై కూలిన చింతచెట్టు సాయం అందజేసిన రాష్ట్ర టిడిపి నాయకుడు పంగులూరి అంజయ్య





**కారంపూడి ఆర్కే జర్నలిస్ట్ (శుభోదయం న్యూస్):**

తుపాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కారంపూడి పట్టణంలోని ఎన్టీఆర్ బొమ్మ సెంటర్ వద్ద బుధవారం తెల్లవారుజామున పెద్ద చింతచెట్టు కూలి, చిరు వ్యాపారుల సముదాయాల పై పడింది.ఈ ప్రమాదంలో ఒక ఇల్లు, రెండు షెడ్లు కూలిపోవడంతో మూడు కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ ఘటన విషయం తెలుసుకున్న రాష్ట్ర టిడిపి నాయకుడు పంగులూరి అంజయ్య, పట్టణ మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, సీనియర్ నాయకుడు మస్తాన్ జానీ, మహిళా నాయకురాలు కాటంరెడ్డి నాగలక్ష్మి రెడ్డి, సర్పంచి సరస్వతి భాయ్ బాలునాయక్ వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా పంగులూరి అంజయ్య మాట్లాడుతూ దెబ్బతిన్న ఇళ్లకు బదులుగా గ్రామ శివారులో స్థలాలు కేటాయించి వారికి కొత్త ఇళ్లు నిర్మించేలా ప్రతిపాదనలు పంపుతున్నాం అని తెలిపారు. ప్రమాదంలో నిరాశ్రయులైన కుటుంబాలలో నలుగురు అనాధ పిల్లలు ఉన్నట్లు గుర్తించారు. వారి సమస్యను మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మరియు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వారికి ప్రభుత్వ ద్వారా సాయం అందేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ముందుకు వస్తుంది. అన్ని విధాలుగా వారికి సహాయం అందించడానికి కృషి చేస్తాం అని నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దెబ్బతిన్న బాధిత కుటుంబాలకు రూ 10,000 తక్షణ సాయం, సరుకులు, వంట సామాగ్రి అందజేశారు. వర్షాల దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని పంగులూరి అంజయ్య నాయకులు ప్రజలను కోరారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలి తుఫాన్ ప్రభావం ఇంకా కొనసాగుతున్నందున ప్రతి కుటుంబం జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వ సూచనలను పాటించాలని స్థానిక నాయకులు సూచించారు.

# ఎస్సీ ఎస్టీ పేదలకు కడుపునిండా భోజనం





**పేదల ఆకలి తీర్చడమే మా లక్ష్యం**

**సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్):**

మొంథా తుఫాన్ నేపథ్యంలో నిరుపేదల కుటుంబాలకు కడుపునిండా భోజన వసతి సమకూర్చి మానవత్వం చాటుకున్నారు అధిక వర్షాల కారణంగా కట్టుబట్టలతో నిరుపేద కుటుంబాలు అలమటించి పనులు లేక విలువిలలాడుతున్న కుటుంబాలను గుర్తించి రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయ కర్త అతి కారి కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఎస్టి ఎస్సీ నిరుపేద కుటుంబాలకు కడుపునిండా భోజనం పెట్టడంతో నిరుపేద కుటుంబాలు ఆనంద మయమై పోయారు సిద్ధవటం మండలంలోని, రామస్వామి పల్లి గాంధీనగర్ ఎస్టి ఎస్సీ కుటుంబాలకు బుధవారం మధ్యాహ్నం, రాత్రి రెండు పూటలా భోజన వసతి సమ కూర్చారు ఈ సందర్భంగా టిడిపి రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పుత్త రామచంద్రయ్య మాట్లాడుతూ నిరుపేదలను గుర్తించి తుఫాన్ ప్రభావంతో అల్లాడిపోతున్న ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంలో భాగంగా 250 మంది పైగా కడుపునిండా భోజన వసతి సమకూర్చామని రామస్వామి పల్లెలో ఉన్న ఎస్టీ కుటుంబాల సమస్యలపై పరిష్కారం చేసేందుకు గ్రామ సచివాలయ సిబ్బందితో మాట్లాడి వారికి రావాల్సిన సదుపాయాలు ప్రతి ఒక్కటి సమకూర్చే విధంగా టిడిపి బిజెపి జనసేన కూటమినేతలందరూ కూడా వారికి అండగా ఉంటామని వారి గృహాలలో పై కప్పు పూర్తిగా దెబ్బతిన్నాయని ఇవన్నీ కూడా సమకూర్చే విధంగా రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు నిరుపేద కుటుంబాలకు ఎల్లవేళలా ఆయన చేసే సేవా కార్యక్రమాలు చిరస్థాయిగా ప్రతి పేదవాడిలో నిలిచిపోతాయని అన్నారు కూటమి యువనేత డేరంగుల శ్రీకాంత్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఆపద్బాంధవుడుగా రాజంపేటలో పార్లమెంటు సమన్వయకర్త అతి కారి కృష్ణ ఎల్లవేళలా ఉంటాడని ఆయన చేసే సేవా కార్యక్రమాలు నియోజకవర్గ స్థాయిలో ప్రతి మండలంలో ఎన్నో కార్యక్రమాలు చేశారని తెలిపారు టిడిపి పార్లమెంటు వాణిజ్య అధికార ప్రతినిధి ఎన్నారై చంద్ర మాట్లాడుతూ తుఫాన్ ప్రభావితం తగ్గేంతవరకు నిరుపేద కుటుంబాలకు ఆకలి తీర్చే విధంగా కృష్ణ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షులు పుత్త రామచంద్రయ్య అసెంబ్లీ అధికార ప్రతినిధి రామ్మోహన్ నాయుడు కూటమి యువనేత డేరంగుల శ్రీకాంత్, పార్లమెంట్ వాణిజ్య అధికార ప్రతినిధి ఎన్నారై చంద్ర, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి కింద చెక్కును అందజేసిన కోడుమూరు ఎమ్మెల్యే

**కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):**



సి.బెలగల్ మండలం కంపాడు(కంబదహాల్) గ్రామానికి కి చెందిన డి నాగన్న అనారోగ్య కారణాలవల్ల హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారు.అనంతరం ఆర్థిక పరిస్థితులు బాగా లేనందున వారు సహాయం కోసం కోడుమూరు నియోజకవర్గము ఎమ్మెల్యేని సంప్రదించగా సీఎంఆర్ఎఫ్ పథకం కింద అప్లై చేసుకున్నారు. కావున వారికిఈ రోజు 49,578 రూపాయల చెక్కును కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అందజేశారు చెక్కును తీసుకున్న బాధితులు సీఎం నారా చంద్రబాబు నాయుడు కి మరియు డి.విష్ణువర్ధన్ రెడ్డి కి కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి కి కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా బ్లడ్ బ్యాంక్ డొనేషన్

**బద్వేల్ నియోజకవర్గం, నుంచే రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):**





కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలోని సబ్ డివిజన్ అధికారి డి.ఎస్.పి జి రాజేంద్రప్రసాద్ మరియు బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప మరియు బద్వేల్ రూరల్ కృష్ణయ్య ఆధ్వర్యంలో మైదుకూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా బ్లడ్ డొనేషన్ చేయడం జరిగింది...ఈ కార్యక్రమంలో రిపోర్టర్ శివారెడ్డి నరసింహ మొదలైన వారు పాల్గొన్నారు..

## గోపవరం మండలంలో చెరువులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

**బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):**



మొందా తుఫాన్ నేపథ్యంలో గోపవరం మండలంలోని సండ్రపల్లి చెరువును, సంగసముద్రం చెరువును పరిశీలించిన బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్, గోపవరం, ఇరిగేషన్ మరియు తహశీల్దార్, గోపవరంలతో కలిసి గోపవరం మండలంలోని సండ్రపల్లి చెరువును, సంగసముద్రం చెరువును పరిశీలించారు.. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ చెరువుకు నీరు ఎక్కువ అవుతుండడంతో చెరువు తెగకుండా ఉండే దానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, బద్వేల్ మున్సిపాలిటీ టీడీపీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్ రెడ్డి, గోపవరం మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, గోపవరం సొసైటీ అధ్యక్షుడు టెంకాయల నాయుడు ,వైస్ ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి, మల్లెంకొండ దేవస్థాన చెర్మన్ మల్లెం కొండయ్య, రామసుబ్బారెడ్డి, ఎల్లారెడ్డి, సాలువ ఆదామ్, సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు

## వర్షాల కారణంగా కూలిన శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి నివాసం

**బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):**



కడప జిల్లా బ్రహ్మంగారిమఠంలో వరుసగా కురుస్తున్న వర్షాలకు జగద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి నివాస గృహం కూలింది.బ్రహ్మంగారి నివాస గృహం కూలిపోవడం పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్రహ్మంగారి నివాస గృహాన్ని కాపాడాల్సిన అధికారులు అలసత్వం వహించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పీఠాధిపతి కోసం పోటీ పడుతున్న వారసులు ఆయన నివాస గృహాన్ని కాపాడుకోలేకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. బ్రహ్మంగారి దర్శనానికి వచ్చిన భక్తులు ప్రతి ఒక్కరూ స్వామివారి నివాస గృహాన్ని సందర్శిస్తారు. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి బ్రహ్మంగారి మఠం అభివృద్ధి చేస్తున్నామన్న అధికారులు నివాస గృహం పట్ల అలసత్వం వహించడంతోనే కూలింది అంటున్న భక్తులు. చారిత్రక నేపథ్యం ఉన్న నివాస గృహం కూలిపోవడం భక్తుల మనోభావాలను దెబ్బతీస్తుందని అంటున్న భక్తులు.

## వరదలలో కొట్టుకొని పోతున్న వరి పొలాలు

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



కడప జిల్లా కలసపాడు మండలం చిన్నపల్లె గ్రామంలో మోతాన్ తుఫాన్ వల్ల ఎన్నో వేల ఎకరాలు నీట మునిగినాయి. వాటి వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి వాటిని పై చర్యలు తీసుకొని నష్టపరిహారం చెల్లించాల్సిందిగా కోరడం జరిగింది..

## లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అరుదైన ఏ నెగిటివ్ రక్త దానం

గుంతకల్లు ప్రతినిధి, పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):




లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ బుధవారం అరుదైన ఏ నెగిటివ్ రక్తదానాన్ని అందించింది. సాయి కృష్ణ నర్సింగ్ హెూమ్ లో రమణమ్మ అనే మహిళకు అరుదైన ఏ నెగిటివ్ రక్త దానం అవసరం కాగా వారి బంధువులు వ్యవస్థాపకుడు రంజాన్ ను సంప్రదించాలి దీంతో ఆయన ఏ నెగిటివ్ రక్త దాతలు దేగులపాడు నాగార్జున, గుంతకల్ కు చెందిన రవికుమార్లు వెంటనే స్పందించి గోపి బ్లడ్ బ్యాంకుకు వచ్చి రక్తదానం చేశారు దీంతో రంజాన్ వారికి కృతజ్ఞతలు తెలిపాడు

## కొత్తపట్నం నుండి ఒంగోలు రాకపోకల బంద్

కొత్తపట్నం, (శుభోదయం న్యూస్):



కొత్తపట్నం నుండి ఒంగోలు పోవడానికి అల్లూరు పంట పొలాల్లో నీరు ఎక్కువై తారు రోడ్డు పైకి ఉధృతంగా ప్రవహిస్తుండగా అలాగే చింతల దాటిన తర్వాత టిక్కో ఇళ్ల వద్ద, నక్కల రాణమ్మ కాలనీ నుండి సుమారు కొప్పోలు కొరకు రోడ్డుపై ఉధృతంగా నీరు ప్రవస్తున్న కారణంగా కొత్తపట్నంమండల స్పెషల్ ఆఫీసర్ టీ నారాయణ, తాసిల్దార్ కే శాంతి రాకపోకలను ఆపినట్లు తెలియజేశారు. అలాగే జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ ట్రాక్టర్ సహాయం తోటి పరిస్థితిని పరిశీలించారు. అలాగే మండలంలో మోటమర్రి మోటు మాల నుండి ఒంగోలు పోవు మార్గమధ్యంలో రోడ్డుకు గండి పడటంతో రాకపోకలు నిలిచిపోయి, ఆర్ అండ్ బి అధికారులు దీనిపై సత్వరమే పనులు చేపడుతున్నట్లు తెలియజేశారు. కొత్తపట్నం పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న ఎస్సీల మాగాని పొలాలు పూర్తిగా మొత్తం నీటముగాయి. మండలంలో మండలంలో నీట మునిగిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి సోమిరెడ్డి జెసి దృష్టికి తీసుకువెళ్లటం జరిగింది.

## చింతలపూడి పునరావాస కేంద్రాల పరిశీలన ఎమ్మెల్యే రోషన్ కుమార్

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చింతలపూడి పట్టణంలో బాలుర హై స్కూల్ మరియు బాలికల హైస్కూల్ నందు ఏర్పాటుచేసిన తుఫాన్ ముంపు ప్రాంతాలకు సంబంధించిన 147 మందిని సహాయ పునరావాస కేంద్రాలకు తరలించారు. పునరావాస కేంద్రాల్లో ప్రభుత్వ ప్రకారం గా ఏర్పాటు చేసిన వసతులు సౌకర్యాల గురించి ఎమ్మెల్యే రేషన్ కుమార్ బాధిత కుటుంబాలను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. బోయగూడెం చెరువు వద్ద అధికారులు చెరువు గండి పూడ్చిన ప్రాంతాన్ని పరిశీలించారు. బోయ గూడెం ప్రాంతంలో కొంతమంది వీధి దీపాల కోసం చేసిన విజ్ఞప్తి పై రక్షణ స్పందించి వారం రోజుల్లో విద్యుత్తు లైను, లైట్లు ,రహదారి సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆపద సమయంలో తమ కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల ప్రాణాలకు ఆస్తికి నష్టం వాటిల్లకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టారని పేర్కొన్నారు

# బద్వేల్ పట్టణంలోని పెద్ద చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీ చెరుకూరి శ్రీధర్ నాయుడు





బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):

కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో బద్వేల్ పట్టణంలో గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద చెరువు నీటిమట్టం ఎక్కువ కావడం వల్ల చెరువు యొక్క స్థితి గతులను తెలుసుకున్నడానికి జిల్లా కలెక్టర్ శ్రీ చెరుకూరి శ్రీధర్ నాయుడు వచ్చి పరిశీలించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ చంద్రమోహన్ డిఈ వేణుగోపాల్ రెడ్డి బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప బద్వేల్ తాసిల్దారి ఉదయ్ భాస్కర్ గోపవరం తాసిల్దారి త్రిభువన్ రెడ్డి నీటి సంఘం చైర్మన్లు సుబ్బారెడ్డి కొర్రపాటి సురేంద్ర బలి సంఘం అధ్యక్షుడు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య మొదలైన వారు పాల్గొన్నారు..

# మొంథా తుఫాను వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**నల్లేరు విశ్వనాథ రెడ్డి..**

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):

బద్వేల్ నియోజకవర్గంలో తుఫాన్ కారణంగా వేల ఎకరాల్లో పంటలు నష్టపోయాయి. రైతులు లక్షల్లో అప్పులు చేసి పంటలు వేసుకున్నా, వర్షం వల్ల అన్నీ నీటి పాలు అయ్యాయి.కాశినాయన మండలంలోని చిన్నాయపల్లె, కోడిగుడ్లపాడు గ్రామాల్లో నష్టపోయిన ఉల్లి రైతులను కలిసి వారి బాధలు తెలుసుకున్నారు. వ్యవసాయ అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి, వెంటనే ప్రభుత్వం సహాయం అందించాలని కోరటం జరిగినది.గతంలో జగన్ గారు రైతులకు నేరుగా ఇన్సూరెన్స్ చెల్లింపులు చేసి, రైతు భరోసా కేంద్రాల ద్వారా అన్ని సౌకర్యాలు కల్పించారు.కానీ ప్రస్తుత



కూటమి ప్రభుత్వం రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. తక్షణమే ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోకపోతే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలియచేయటం జరిగినది.

# పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినందుకు విజయమ్మ గారికి, రితేష్ రెడ్డి గారికి ధన్యవాదములు

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):

మెంథా తుఫాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన అలజడి రేకెత్తింది. ఇందుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారితో సహా ఎస్పీలు,కలెక్టర్లు, ఎమ్మార్వోలు, సిఐలు, ఎస్సైలు మొత్తం ప్రభుత్వ యంత్రాంగం అంతా కూడా నేడు అప్రమత్తతో ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరికలు చేస్తూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచిస్తుంది. అన్ని ప్రాంతాలలో కూడా ప్రతి మండలంలోనూ ఒక టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పరిస్థితులలో బద్వేల్ నియోజకవర్గంలోని తెలుగుదేశం నాయకులు అయినటువంటి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ రితేష్ రెడ్డి తమ యొక్క సొంత కళ్యాణ మండపంలోని 100 రూములను తుఫాను బాధితులకు పునరావాస కేంద్రాలుగా ఏర్పాటు చేయడం చాలా హర్షించదగ్గ విషయం. పునరావస కేంద్రంలో ఉన్నటువంటి ప్రజలకు ఎస్బివిఆర్ ట్రస్ట్ నుండి నిత్యవసర వస్తువులు ఆహార పదార్థాలు అందిస్తామని చెప్పడం కూడా జరిగింది. ప్రస్తుతం వీరు చేస్తున్నటువంటి ఈ సహాయం తుఫాను బాధితులకు ఆపన్న హస్తం లాంటిది. ఈ సందర్భంగా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క రాజకీయ నాయకుడు కూడా అప్రమత్తంగా ఉండి బాధితులను గుర్తించి రాజకీయాలకు అతీతంగా విజయమ్మ గారి కుటుంబం చేస్తున్నటువంటి ఈ సహాయాన్ని బాధితులకు అందించవల



సిందిగా కోరుచున్నాను. ముఖ్యంగా సేవకు ప్రతిరూపమైనటు వంటి బిజెపి నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి తుఫాను బాధితులకు బిజివేముల వీరారెడ్డి ట్రస్టు ద్వారా సహాయం అందించవలసిందిగా కోరుచున్నాను.పునరావాస కేంద్రాల ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నటు వంటి విజయమ్మ గారికి భారతీయ జనతా పార్టీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఉట్టి శ్రీనివాసులు తెలిపారు.

# ఉద్యాన పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**:ఉద్యాన శాఖ అధికారి.**

సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్):

సిద్దవటం మండల లోని పెద్దపల్లి బొగ్గిడివారిపల్లి నేకనాపురం గ్రామాలలో క్షేత్ర స్థాయి లో పసుపు,చామంతి ,కూరగాయల తోటలు పరిశీలించి వర్షం తగ్గిన నేపథ్యం లో నివారణ చర్యలు చేపట్టాలని రైతులకి తెలియచేసారు,ఉద్యాన అధికారి జయ భరత్ రెడ్డి గారు.పంట వారీగా కింద తెలిపిన విధంగా సస్యరక్షణ చర్యలు చేపడితే పంటను సకాలం లో రక్షించుకోవచ్చని తెలియచేసారు .



**పసుపు మరియు కూరగాయ పంటలలో చేపట్టవలసిన నివారణ చర్యలు:**

మురుగు నీరు సాధ్యమైన త్వరగా బయటకి పంపించాలి. వారం రోజుల వ్యవధి లో రెండు సార్లు 13:0:45 ఏ 10 గ్రాములు ం ఫార్ములా-4 ఏ 4 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి కాపర్ ఆక్సీ క్లోరైడ్ లేదా కాపర్ హైడ్రాక్సైడ్ ఏ 3 గ్రాములు ం స్ట్రెప్టోసైక్లిన్ ఏ 0.1 గ్రాము లీటర్ నీటికి కలిపి మొక్క మొదల్లో పోయాలి పైపాటుగా ఆకుమచ్చ తెగులు నివారణకు ప్రొపికోనజోల్ ఏ 1 ఎం.ల్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.నేల ఆరిన తర్వాత ఎకరాకు 50 కిలోల యూరియా,40 కిలోల పోటాష్,250 కిలోల వేప పిండి ఎరువులను వేయాలి.

**పూల తోటలలో చేపట్టవలసిన చర్యలు:**

కోతకు తయారైన పూలను త్వరితగతిన కోసి మార్కెట్ చేసుకోవాలి.డ్రిప్ సౌకర్యం కలిగిన రైతులు కాపర్ ఆక్సీ క్లోరైడ్ ఏ 0.5 కిలో ఎకరానికి చొప్పున వదులుకోవాలి.పైపాటుగా 13:0:45 ఏ 10 గ్రాములు ం ఫార్ములా -4 ,ఏ 3 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. మొగ్గ తెగులు నివారణకు సాఫ్ ఏ 2.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని తెలిపారు .

## విజయ్ ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందికి స్వామివారి చిత్రపటాలు పంపిణీ

గుంతకల్లు ప్రతినిధి, పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):



శ్రీ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం విజయ ప్రసాద్ యాదవ్ పోలీస్ సిబ్బందికి స్వామివారి చిత్రపటాలను అందజేశారు అంతకు ముందు నూతన వస్త్రాలతో ఘనంగా సన్మానించారు

## బెల్ట్ షాపుపై ఎక్సైజ్ అధికారులు దాడి

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చింతలపూడి మండలం,తిమ్మిరెడ్డి పల్లి గ్రామము లో ఎక్సైజ్ పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు.బెల్ట్ షాపు నిర్వాహకులు కొనకళ్ళ.రాజేశ్వరి అను మహిళ వద్ద 180 పరిమాణం కలిగిన 5 డ్యూటీ పెయిడ్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని ఆ మహిళ పై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ తెలిపారు. దాడులలో ఎక్సైజ్ ఎస్. ఐ.లు అబ్దుల్ ఖలీల్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్‌పై కట్టుదిట్టమైన చర్యలు చిదరాల మధుబాబు

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):



ఏలూరు జిల్లా చింతలపూడి నగర పంచాయతీలో బాలికల పాఠశాల వద్ద కల్పించినా పునరావాస కేంద్రంని చింతలపూడి తహసీల్దార్ ప్రమద్వర డిప్యూటీ తహసీల్దార్, లతో కలసి భోజనం వడ్డించారు. వారికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని కోరారు. చింతలపూడి మండలంలో ఎమ్మెల్యే రోషన్. కుమార్ ఆదేశాలు మేరకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా, ఎప్పటికికప్పుడు అధికారులతో మాట్లాడుతూ న్నారు ఎవరికైనా ఇబ్బందులు ఉంటే కాల్ చేయాలనీ, ఎవరు ఇబ్బందులు పడవద్దని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో తుపాన్ ముందు జాగ్రత్త తీసుకోవటం వల్లన నష్టాన్ని చాలా వరకు తగ్గించింది. ఎమ్మెల్యే రోషన్ నాలుగు మండలల అధికారులతో గంట గంటకి మాట్లాడుతు తగు చర్యలు తీసుకున్నారు

# మొంథా తుఫాను కారణంగ నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి.. సిపిఎం జిల్లా కార్యదర్శి జి శివకుమార్

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):



మెంథా తుఫాను కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, సోమిరెడ్డి పల్లె దగ్గర బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి,శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బ్రహ్మంగారి మఠం మండలంలోని పలు గ్రామాలలో పడిపోయిన పంట పొలాలను, సోమిరెడ్డిపల్లి దగ్గర వాగును సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.... మండల వ్యాప్తంగా వరి మొక్కజొన్న, అరటి పంటలు వేసిన రైతాంగానికి మెంథా తుఫాను కారణంగా భారీగా నష్టం జరిగిందని వరి పంట నీట మునిగి మోసులు వచ్చిన పరిస్థితి ఏర్పడిందని లింగాలదిన్నెపల్లి దగ్గర కోతకు వచ్చిన అరటి తోట మొత్తం నేలాను కుందని, మద్దిరెడ్డిపల్లి దగ్గర మొక్కజొన్న తోటలో నాలుగు అడుగులమేర నీరు నిల్వ ఉందని మండల వ్యాప్తంగా వరి పంటలు మొత్తం నీటిలో మునిగిపోయాయని చేతికి వచ్చిన పంటలు తుఫాను కారణంగా కొట్టుకుపోవడంతో రైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని వారు ఆవేదన వెళ్ళబుచ్చారు మండల వ్యాప్తంగా నష్టపోయిన పంటలకు చెందిన వివరాలను వ్యవసాయ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం నుండి వెంటనే నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సోమిరెడ్డిపల్లి దగ్గర బద్వేల్ రోడ్డు పైన బ్రిడ్జి లేనందున ప్రతి చిన్నపాటి వర్షానికి వాగు ప్రవహిస్తుందని దీనివల్ల రైతులు, గ్రామ ప్రజలతో పాటు బ్రహ్మంగారి మఠం నుంచి బద్వేలు వెళ్లే విద్యార్థులు, ప్రజలు, యాత్రికులు తీవ్ర అవస్థలు పడుతున్నారని వారు ఆందోళన తెలియజేశారు. సోమిరెడ్డి పల్లె గ్రామంలోని రైతుల పొలాలు ప్రధానంగా వాగుకు అవతల ఉన్నందున వర్షం వచ్చిన ప్రతిసారి పంట పొలాలకు వెళ్లాలన్న వాటిని పర్యవేక్షించాలన్న ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాగు దాటాల్సిన పరిస్థితి ఉందని వర్షం పడిన ప్రతిసారి బద్వేల్ మఠం ప్రాంతానికి రవాణా సౌకర్యం అగిపోతుందని దీనివల్ల ప్రజల అవస్థలు అన్నీ ఇన్నీ కాదని వారు ఆవేదన వెళ్లబుచ్చారు. అనేక సంవత్సరాలుగా బ్రిడ్జి కోసం గ్రామ ప్రజలు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఉపయోగం లేకుండా పోయిందని ప్రస్తుత ఈ ప్రభుత్వంలోనైనా బ్రిడ్జి ఏర్పాటు చేయడం ద్వారా రైతులను, ప్రజలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్, మండల కమిటీ సభ్యులు సానా గోవిందస్వామి, రెబ్బ నర్సింహులు, అజయ్ కుమార్ నాయకులు రాహుల్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి, పంట నష్టం వివరాలను అధికారులకు ఇవ్వండి

ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):



రోజంతా తుఫాను సహాయ చర్యల్లోనే ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తుఫాన్ ప్రభావిత గ్రామాల నుంచి ఎంపీకు ఫోన్లు. అధికారులు, పార్టీ నాయకులతో సహాయ చర్యలు పగలు గ్రామాల్లో పర్యటనలు, రాత్రి సమయంలో కూడా టెలిఫోన్ కాల్స్ తో అప్రమత్తం చేసిన ఎంపీ. ఏలూరు, : తీవ్ర తుఫాను సందర్భంగా ఏ సమయంలో ఎటువంటి సహాయం కావాలన్నా సంప్రదించమని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన ఫోన్ నెంబర్లతో సహా ఇచ్చిన ప్రకటనకు పలు గ్రామాల నుంచి స్పందన వచ్చింది. ముఖ్యంగా టీ.నరసాపురం, పోలవరం, ముదినేపల్లి మండలాల నుంచి ఎంపీ ఫోన్ కు మంగళవారం రాత్రి 11:00 నుంచి, బుధవారం ఉదయం వరకూ పలువురు కాల్ చేసి తమకు తుఫాన్, భారీ వర్షాలు, తీవ్ర గాలులు కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. కాల్స్ కు స్పందించి బాధితులతో స్వయంగా మాట్లాడిన ఎంపీ వెంటనే వెళ్లి వారిని ఆదుకోవలసిందిగా ఆయా ప్రాంతాల మండల పార్టీ నాయకులను, అధికారులను ఆదేశించారు. కొయ్యలగూడెం మండలం బయ్యనగూడెం 14 వ వార్డులో కరెంటు వైర్లు క్రిందకి వేలాడుతూ ప్రజల భయాందోళన గురవుతున్న సమయంలో ప్రజలు మండల టిడిపి అధ్యక్షులు పారేపల్లి నరేష్ ఫోన్ ద్వారా ఎంపీ శ్రీ పుట్టా మహేష్ కుమార్ కి సమస్యను తెలియజేయడం జరిగింది. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడ ప్రజలకు ఇబ్బంది లేకుండా కరెంటు సమస్యను తీర్చాలని, తుఫాన్ కారణంగా ఒరిగిపోయిన చెట్లను వెంటనే తొలగించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.పోలవరం మండలం పాతపట్టిసం గ్రామం వద్ద కొవ్వాడ కాల్వ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో గ్రామస్థులు ఆందోళన చెందుతూ ఫోన్ చేయడంతో స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కాలువ డిఈ తో, ఇతర అధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. కాలువ ప్రవాహాన్ని నిరంతరం గమనిస్తూ ఉండాలని, ప్రజలకు ధైర్యం చెప్పాలని, సహాయ చర్యలకు సిద్ధంగా ఉండాలని, పరిస్థితి ప్రమాదకరంగా మారితే, పై అధికారుల దృష్టికి, తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.మూడు రోజులుగా జిల్లాలో తుఫాను సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పలు తుఫాను ప్రభావిత గ్రామాల ప్రజలతో టెలిఫోన్ కాల్స్ ద్వారా మాట్లాడుతూ.. తుఫాన్ తీవ్రత తగ్గిందని, అధికారులు, నాయకులు గ్రామాలలో అప్రమత్తంగా ఉండి సమర్థవంతంగా పనిచేశారని, ఎక్కడైనా ఆస్తి నష్టం, పంట నష్టం, పశు నష్టం జరిగితే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.?..మూడు రోజులుగా పగలంతా తుఫాను ప్రభావిత గ్రామాల్లో పర్యటిస్తూ, రాత్రి సమయంలో కూడా తన క్యాంపు కార్యాలయం ఉండి, తన మొబైల్ కు వస్తున్న కాల్స్ కు స్పందిస్తూ, సహాయ చర్యలు చేపడుతున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఎంపీకి స్పందనకు పలు గ్రామాల ప్రజల, కార్యకర్తలు అభినందనలు తెలిపారు

# ఘనంగా మండల మహిళా సమాఖ్య వార్షిక మహాసభ





నల్లచెరువు మండలం, రిపోర్టర్ - మాలిక్ బాషా (శుభోదయం న్యూస్):

మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో బుధవారం మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగాదేవి అధ్యక్షతన, ఏపీఎం రామప్ప ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయస్వామి మండల సమాఖ్య వార్షిక మహాసభను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ భవాని,ఎఫ్ పి ఓ సీసీ హనుమంతు,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మొదట కార్యక్రమాన్ని ప్రార్థనతో ప్రారంభించి మహిళ సమాఖ్యలో సాధించిన ప్రగతిని సభ్యులకు వివరించారు.ఇందులో భాగంగా సమాఖ్య ఆడిట్ నివేదికలు,సాధించిన ప్రగతి లక్ష్యాలు, రాబోవు 2025-26 సంవత్సర కార్యాచరణ ప్రణాళిక,ఆమోదం పాలకవర్గం సభ్యుల ఎంపిక,పదవీకాలం ఆడిటర్ నియామకం వంటి వాటిని సభ్యులకు వివరించారు. అనంతరం ప్రభుత్వ పథకాల ఎండిఎంఎల్, సమాఖ్య లీగల్ కంప్లైంట్స్,మాస నివేదికలు, రుణాల మంజూరు వాటి రికవరీ,స్త్రీనిధి ప్రాముఖ్యత,జీవనోపాదులు ప్రాముఖ్యత, బ్యాంకుల ద్వారా అందుతున్న సేవలు వంటి వాటిని సభ్యులకు తెలిపారు.అనంతరం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ భవాని మాట్లాడుతూ మహిళా సంఘాల ఐక్యత తరగతిని,స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందని కొనియాడారు.మహిళల సహచర్యానికి ప్రాధాన్యం చాటు గ్రామ అభివృద్ధిలో వారి పాత్ర ఎంతో ఉత్తమమైనదని తెలిపారు. చైతన్యవంతమైన మహిళలు ఉంటే గ్రామ అభివృద్ధి దిశగా ధృలసంకల్పంతో ముందుకెళ్లవచ్చన్నారు.గ్రామాలలో సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను త్వరితగతన క్రమం తప్పకుండా చెల్లిస్తే బ్యాంకుల నుండి మరిన్ని సేవలు పొందవచ్చన్నారు. సంఘంలో ఒక్కరిద్దరూ సభ్యులు తీసుకున్న రుణాలను చెల్లించకపోవడం వలన మొత్తం సంఘానికే బ్యాంకు సేవలు పొందే అవకాశం లేకుండా పోతుందని తెలిపారు.తీసుకున్న రుణాలను సరైన సమయానికి క్రమం తప్పకుండా చెల్లిస్తే ప్రభుత్వం నుండి వడ్డీ తిరిగి పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో సీసీలు,సమాఖ్య సభ్యులు ఎఫ్.పి.వో అకౌంటెంట్లు,వివో లీటర్లు,యానిమేటర్లు, మహిళ సభ్యురాలు, తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన పోలవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా మొంథా తుఫాన్ తీవ్రత నేపథ్యంలో బుట్టాయిగూడెం మండలం, నూతిరమన్నపాలేం గ్రామంలో పోలవరం మాజీ శాసనసభ్యులు మరియు వైసీపీ ఇంచార్జ్ తెల్లం బాలరాజు పర్యటించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తుఫాన్ తీరం దాటే క్రమంలో ప్రజలు అప్రమత్తం గా ఉండాలని అత్యవరం అయితే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించారు.సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ తగు సూచనలు సలహాలు ఇవ్వాలని బాలరాజు అన్నారు వైసీపీ నాయకులు శ్రేణులు గ్రామాల్లో అప్రమత్తంగా ఉంటూ ప్రజల అవసరాలు గుర్తించి అధికారులుకు తెలియజేయాలని సూచించారు తుఫాను ప్రభావం వలన నెలరాలిన పంటలను గుర్తించి ప్రభుత్వం తక్షమే ఎగ్స్గేషియ ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేసారు

## ఆదర్శ పాఠశాలను పరిశీలించిన అధికారులు

నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా(శుభోదయం న్యూస్):




మండల పరిధిలోని దేవిరెడ్డిపల్లి ఆదర్శ పాఠశాలను బుధవారం అసిస్టెంట్ కమిషనర్ లాజర్,పెనుగొండ డివైఈవో జాన్ రెడ్డప్ప, ఎంఈఓ తిరుపాల్ నాయక్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామినేషన్ సెంటర్ అకామిడేషన్,కెపాసిటీ ఆఫ్ బిల్డింగ్, సెక్యూరిటీ పర్పస్ వంటి వాటిని క్షుణ్ణంగా పరిశీలించామన్నారు.రాబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణలో ఎటువంటి అవకతవకలు జరక్కుండా ఉండేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి ఎగ్జామినేషన్ సెంటర్ ను పరిశీలిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాబోవు పదవ తరగతి పరీక్షల్లో ప్రతి ఒక్క విద్యార్థి మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.నల్లచెరువు మండలం నుండి అధిక మంది విద్యార్థులు షైనింగ్ స్టార్ అవార్డులకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు మితికేలా గురవయ్య

పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్):



బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ప్రకాశం జిల్లా వైయస్సార్సీపి ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు మితికేలా గురవయ్య జిల్లా ప్రజలకువిజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా ఇంట్లోనే సురక్షితంగా ఉండాలి. తుఫాను తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున కరెంటు స్తంభాలు, చెట్లు, బోర్డులు వంటి ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలి. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని సూచించారు.మండల ప్రజల భద్రత కోసం అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉన్నప్పటికీ, ప్రతి కుటుంబం స్వీయ రక్షణ చర్యలు తీసుకోవడం ఎంతో అవసరమని అన్నారు. తుఫాను సమయంలో ఏదైనా ఇబ్బందులు కలిగితే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

## తాజ్‌మహల్ వివాదం.. పరేష్ రావల్ సినిమాపై ఢిల్లీ హైకోర్టులో పిటిషన్!

బాలీవుడ్ నటుడు పరేష్ రావల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న వివాదాస్పద చిత్రం 'ది తాజ్ స్టోరీ' ఈ సినిమా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా విడుదలని అడ్డుకోవాలంటూ ఢిల్లీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ చిత్రం చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమే కాకుండా, మత సామరస్యాన్ని దెబ్బతీస్తుందని పిటిషనర్ ఆరోపించారు.అడ్వకేట్ షకీల్ అబ్బాస్ ఈ పిటిషన్‌ను దాఖలు చేయగా.. ఇందులో ఆయన సెన్సార్ బోర్డు కేంద్ర ప్రభుత్వం, చిత్ర నిర్మాత, దర్శకుడు, నటుడు పరేష్ రావల్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఈ చిత్రం తాజ్ మహల్ చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమే కాకుండా, మత సామరస్యాన్ని దెబ్బతీస్తుందని తెలిపాడు. అలాగే ఒక ప్రత్యేక రాజకీయ సిద్ధాంతాన్ని ఈ చిత్రం ప్రోత్సహిస్తోందని పిటిషనర్ ఆరోపించారు. ఈ సినిమా విడుదలైతే మత విద్వేషాలకు దారితీసే అవకాశం ఉందని ఇది దేశ లౌకిక స్ఫూర్తిని దెబ్బతీస్తుందని అబ్బాస్ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఈ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు స్పందిస్తూ.. ఈ పిటిషన్‌ను తక్షణమే విచారించడానికి నిరాకరించింది. ఈ అంశాన్ని సాధారణ విచారణలో భాగంగా పరిశీలిస్తామని కోర్టు స్పష్టం చేసింది.



## చిరంజీవి సినిమాలో నేను లేను.. 'మెగా 158' రూమర్స్‌పై మాళవిక మోహనన్ క్లారిటీ



మెగాస్టార్ చిరంజీవి బాబీ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. వాల్తేర్ వీరయ్య లాంటి సూపర్ హిట్ తర్వాత ఈ జోడి మళ్లీ కలిసి పనిచేయబోతుంది. మెగా 158 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే సెట్స్ మీదకి వెళ్లనుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా మాళవిక మోహనన్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై నటి స్పందిస్తూ.. అవన్నీ రూమర్స్ అంటూ తెలిపింది. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. నేను 'మెగా 158' చిత్రంలో నటిస్తున్నానని ఆన్‌లైన్‌లో అనేక వార్తలు వస్తున్నాయి. అయితే నా కెరీర్‌లో ఏదో ఒక రోజు ఐకానిక్ చిరంజీవి సార్‌తో స్క్రీన్ పంచుకోవాలని నేను ఎంతగానో కోరుకుంటున్నాను. కానీ ప్రస్తుతం నేను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం లేదు. ఆ వార్తలు అవాస్తవం అంటూ మళావిక రాసుకోచ్చింది. దీంతో చిరంజీవి సరసన మాళవిక నటించబోతున్నారనే ఊహాగానాలకు తెరపడింది. త్వరలోనే ఈ చిత్రంలో నటించబోయే కథానాయిక గురించి చిత్ర బృందం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

## 'ద గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో' సినిమా ట్రైలర్ రిలీజ్



ఒకప్పుడు పెళ్లంటే పెళ్లి మాత్రమే. ఇప్పుడు పెళ్లి అంటే అంతకంటే ముందు చాలా ఉంటాయి. అందులో ప్రీ వెడ్డింగ్ షూట్ ఒకటి. ఇప్పుడు ఈ కాన్సెప్ట్‌పై తెలుగులో ఓ కామెడీ సినిమా తీశారు. అదే 'ద గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో'. మసూద మూవీ ఫేమ్ తిరువీర్ హీరోగా నటిస్తున్నాడు. టీనా శ్రావ్య హీరోయిన్. రాహుల్ శ్రీనివాస్ దర్శకుడు. నవంబర్ 7న మూవీ థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా తాజాగా ట్రైలర్ లాంచ్ చేశారు. ఇది బాగానే నవ్విస్తోంది. ట్రైలర్ బట్టి చూస్తే.. పల్లెటూరిలో ఉండే హీరో ఓ ఫొటోగ్రాఫర్. ఓసారి ఓ జంటకు ప్రీ వెడ్డింగ్ షూట్ చేస్తాడు. అనుకుని పరిస్థితుల్లో షూట్ చేసిన ఫుటేజీ ఉన్న మెమొరీ కార్డ్ పోతుంది. తర్వాత ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? ఈ గండం నుంచి హీరో ఎలా బయటపడ్డాడనేదే స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్ అయితే నవ్విస్తోంది. కామెడీ కూడా సహజంగా కుదిరింది. మరి మూవీ ఎలాంటి రిజల్ట్ అందుకుంటుందో చూడాలి? నవంబర్ 7న రష్మిక 'ద గర్ల్ ఫ్రెండ్', సుధీర్ బాబు 'జటాధర' చిత్రాలు రిలీజ్ అవుతున్నాయి. వీటితోపాటు ఈ సినిమా కూడా రానుంది. మరి మూడింటిలో ఏది ప్రేక్షకుల్ని అలరిస్తుందో చూడాలి. ఇదే తేదీన తమిళ డబ్బింగ్ బొమ్మ 'ఆర్యన్' కూడా తెలుగులో విడుదల కానుంది.



## స్పిరిట్‌లో ప్రభాస్.. యానిమల్ సీన్ రిపీట్ కానుందా?

రెబల్ స్టార్ ప్రభాస్ డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'స్పిరిట్'. ఈ ప్రాజెక్ట్ అప్‌డేట్స్ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ గురించి టాలీవుడ్‌లో పలు రకాల రూమర్స్ వినిపిస్తూనే ఉన్నాయి. ఈ మూవీలో ప్రభాస్ తండ్రిగా మెగా హీరో నటించబోతున్నట్లు గతంలో వార్తలొచ్చాయి. స్పిరిట్ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్నారని తెగ టాక్ వినిపించింది. అయితే దీనిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే ఇటీవలే అక్టోబర్ 23న ప్రభాస్ బర్త్‌డేను పురస్కరించుకుని ఆడియో గ్లింప్స్ రిలీజ్ చేశారు. 'సౌండ్ స్టోరీ ఆఫ్ ది ఫిలిం స్పిరిట్' అంటూ 1.31 నిమిషాల ఆడియో గ్లింప్స్ వదిలారు. తెలుగుతో పాటు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ గ్లింప్స్ రిలీజ్ చేశారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన మరో క్రేజీ న్యూస్ వైరలవుతోంది. ఈ చిత్రం కోసం సందీప్ రెడ్డి వంగా బిగ్ ప్లాన్ రెడీ చేసినట్లు తెలుస్తోంది. యానిమల్‌తో బోల్డ్ డైరెక్టర్‌గా ముద్ర వేసుకున్న సందీప్ రెడ్డి.. ప్రభాస్ స్పిరిట్‌లోనూ అదే పంథాను ఫాలో అవుతున్నట్లు అర్థమవుతోంది. అందుకే స్పిరిట్‌లోనూ బోల్డ్ సన్నివేశాలు ఉండనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ మూవీలో ప్రభాస్ ఓ సీన్‌లో నగ్నంగా కనిపించనున్నారని వార్తలొస్తున్నాయి.

గ్లింప్స్ డైలాగ్ వల్లే రూమర్స్..

ఇటీవల విడుదలైన గ్లింప్స్‌లో ప్రకాశ్ రాజ్ చెప్పిన డైలాగ్.. ఈ వార్తకు బలం చేకూరుతోంది. ఖైదీని బట్టలూడదీసి టెస్టులకు పంపండి అనే చెప్పిన డైలాగ్‌తోనే టాక్ వినిపిస్తోంది. దీంతో ప్రభాస్ సినిమాలో నగ్నంగా కనిపించే ఛాన్స్ ఉందని సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. ఎందుకంటే సందీప్ రెడ్డి వంగా యానిమల్‌లో రణ్‌బీర్ కపూర్ ఓ సీన్‌లో న్యూడ్‌గా కనిపించారు. అదే పంథాను స్పిరిట్ విషయంలో ఫాలో అవుతున్నట్లు తెలుస్తోంది. ఇదే నిజమైతే స్టార్ హీరోలతో బోల్డ్ సీన్స్ చేయించడం ఒక్క సందీప్ రెడ్డికే సాధ్యమని చెప్పొచ్చు. కాగా.. ఈ చిత్రంలో యానిమల్ బ్యూటీ త్రిప్తి డిమ్రీ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ మూవీతో బాలీవుడ్ భామ టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వనుంది.



## హీరోయిన్‌గా మహేష్ బాబు మేనకోడలు.. సంతోషం వ్యక్తం చేసిన మంజుల

ఘట్టమనేని కుటుంబం నుంచి మరో వారసురాలు రాబోతోంది. ఆమె మరెవరో కాదు కృష్ణ మనవరాలు, మంజుల కుమార్తె జాన్వీ స్వరూప్. త్వరలోనే సినీ రంగంలో అడుగుపెట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. నటన, డాన్స్‌లో ప్రత్యేక శిక్షణ పొందిన జాన్వీ ఇప్పటికే కొన్ని కథలను విన్నట్టు సమాచారం. వాటిలో ఒక ప్రాజెక్ట్ కోసం అధికారిక ఒప్పందం కూడా పూర్తయిందని తెలుస్తుంది. త్వరలోనే ఆమె డెబ్యూ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడనుంది. ఇక జాన్వీ తల్లి మంజుల ఘట్టమనేనికి హీరోయిన్ కావాలనే కోరిక ఉండేది. ఒకప్పుడు ఆమెను కథానాయికగా ప్రకటించినప్పటికీ, కృష్ణ అభిమానులు "ఆమెని మేము హీరోయిన్‌గా చూడలేం" అంటూ వ్యతిరేకించడంతో ఆ ఆలోచన విరమించుకున్నారు. తరువాత మంజుల నిర్మాతగా, కొన్నిసార్లు నటిగా, అలాగే దర్శకురాలిగా కూడా ఇండస్ట్రీలో తన ముద్ర వేసుకున్నారు. ప్రస్తుతం ఆమె సినిమాల నుంచి కొంత దూరంగా ఉన్నారు. ఇప్పుడు అదే ఇంటి నుంచి మరో తరం తెరపైకి రావడానికి సిద్ధమవుతుండటంతో సినీ వర్గాల్లో ఆసక్తి పెరిగింది. మరోవైపు కృష్ణ చిన్న కుమారుడు రమేష్ బాబు తనయుడు కూడా అజయ్ భూపతి దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నాడు. దీంతో ఘట్టమనేని కుటుంబం నుంచి కొత్త తరం ఇండస్ట్రీకి వస్తుండడంపై ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అభిమానులు ఇప్పుడు మహేష్ బాబు పిల్లలు గౌతమ్, సితార ఎప్పుడు సినిమాల్లోకి వస్తారోనని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మహేష్ బాబు ఈ విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాలి. అయితే మంజుల తన కుమార్తె హీరోయిన్‌గా ఎంట్రీ ఇస్తుండటంతో ఆనందంతో ఉప్పొంగిపోతున్నారు. ఒకప్పుడు"నీవు హీరోయిన్‌గా ఎందుకు?"అని ప్రశ్నించినవారే ఇప్పుడు"నీ కుమార్తె సినిమాల్లో రావాలి"అని ప్రోత్సహిస్తున్నారని ఆమె చెబుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తన కుమార్తె చిరునవ్వే తన ప్రార్థనలకు సమాధానం అని మంజుల ఘట్టమనేని సంతోషంగా తెలియజేసింది.